Reg. No. 1118. త్రిదినపత్రిక రెండు అణాలు

# ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Friday, 20-8-43 No. 119

# రాయలసీమ సోదరులకు కోస్తాజిల్లాఆంధ్రులసౌహార్దం

బళ్లారి, ఆగస్టు 18:—

బళ్లారిలో నింతకుపూర్వ మెన్నడూ జరిగియుండని కోస్తా, ఆంధ్రుల సోదరభావ సౌహార్దోపన్యాసములు నిన్న బ.లుసు సాంబమూర్తి మైదానములో జరిగిన బహిరంగసభలో జావింపబడెను. క్షామనివారణ స్థాయిసంఘ సభ్యులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి ప్రభృతులు రాయలసీమ ప్రజలకు సర్వవిధముల తోడ్పడుటకు ఆంధ్రులందరి పక్షమున అభయము మొసంగిరి.

శ్రీ బెజవాడరామచంద్రారెడ్డిగారు, లక్షతర క్షామనివారణ స్థాయీసంఘ సభ్యులైన బెజవాడ నరసింహము, పెన్నేటి సత్యనారాయణ,నరసింహేశ్వర సత్యనారాయణగార్లు నిన్నటదినము రైలులో వచ్చినప్పుడు, స్థానాంధ్ర సభాశాఖాధ్యక్షులైన జి. తిమ్మప్ప, పి. వెంకటసుబ్బారావు, యస్. రాజగోపాలశెట్టిగార్లు మేళవాద్యములతో పూలమాలలతో ఎదుర్కొనిరి. మధ్యాహ్నము విడిదిలో సంప్రతింపులు జరిగెను.

శ్రీ రాజగోపాల శెట్టిగారింట్లో అల్పాహార విందుజరిగెను.

### గౌ॥ బెజవాడ రామచంద్రారెడ్డిగారు

సాయంత్రము సాంబమూర్తి మైదానములో బహిరంగసభ జరిగెను. ఆసభకు జి. తిమ్మప్పగారు అధ్యక్షతవహించిరి.

ప్రథమమున శ్రీ రామచంద్రారెడ్డిగారు ప్రసంగించుచు, ఉత్తర సర్కారులలో పంటలిప్పుడు బాగున్నందున, మనలన్ సర్ విజయరాగారా మండలములలో పర్యటనచేయ నత్యహింసుట ముదావహమనియు, మనర్థికముగా రావచ్చుననియు, యీ జిల్లావాసులు తమ సలహాల నివ్వవలెననియు, గుడ్డలు, ధాన్యములు వీరలకు గ్రామములలో పంచుటయేకాక, నేతకేంద్రములను స్థాపించి ఔ మ పీడితులకు సహాయమొసగవ సంకల్పింపబడెననియు, ప్రభుత్వమువారు తగిన సహాయమొసగ బాసచేసిరనియు, మనిన గుడ్డలను సప్లయిచేయుటకు అంగీకరించిరనియు, చెప్పిరి.

చెన్నేటి సత్యనారాయణగారు ఇంతవరకూ మహాసభవారు సర్ విజయరాగారి ఆధ్వర్యమున క్రింద జరిపిన క్షామనివారణ కార్యక్రమమును నివేదించిరి.

కె అంకు వాడ నరసింహముగారుపన్యసించుచూ, "రాయలసీమ" అను నామమెట్లేర్పడినదీ విపులముగా చరిత్రను వివరించిరి. పరదేశపరిపాలన పటుత్వమునకై పరభాషలో ప్రభుత్వము జరుగుచుండుటను గ్రహించి మహాత్మాగాంధి భాషాసామ్రాజ్య సూత్రమును ప్రవేశపెట్టెననియు, అదేప్రకారము కాంగ్రెసు విధానము కూడ జరుపబడుచుండెననియు, ఆంధ్రులు రాష్ట్రీయాంధ్ర సక్రమమైనదనియు చెప్పిరి.

పిమ్మట నరసింహదేవర సత్యనారాయణగారు ఉపన్యసించుచు, గోదావరి, కృష్ణ, ప్రాజెక్టులను శిథిలాస్థలేసిన కాటన్ దొరగారే తుంగభద్ర ప్రాజెక్టుకూ శతాబ్దము క్రింద సూచించినను, ప్రభుత్వమువారి ఉదాసీనత ఫలితముగా అది ఇంతవరకూ ప్రాప్తించలేదనియు, కాని నష్టకరమైన మెట్టలకు ప్రాజెక్టు ఏర్పడి, ఆ నష్టమును భర్తీచేయుటకే గోదావరి, కృష్ణ ఆదాయము ఉపయోగింపబడుచున్నదనియు, ఆంధ్రులకు లేక సోదరాంధ్రులను రాయలసీమవాసులే ఆంధ్రప్రాజెక్టులలోని లాభములకు కలుగవలెననియు, అగ్రగణ్యుల ఆంత్యోపదేశములతో సమావేశము ముగిసెను.

### తుంగభద్ర ప్రాజెక్టుకు ప్రాధాన్యము

లోగడ జరిగిన "రాయలసీమ మహాసభలకు" ప్రధాన పుర ముఖులగు శ్రీయుత్ మృత్యుంజయశాస్త్రిగారు (పూర్వపు బళ్లారి పదిమంది ప్రాసిక్యూటరు) విడిదికివచ్చి నాయకులను సందర్శించి, తుంగభద్రప్రాజెక్టుకట్ట

### వర్కింగు కమిటీ సమావేశపు వదంతి

### సర్ ఎ. ఆర్. మదల్యారు ఆశ్చర్యము

బెజవాడ, ఆగస్టు 20:—

సర్ ఎ. రామస్వామిమదల్యారుగారు, ఇండియాప్రభుత్వము పక్షమున సభ్యులు ఆగాఖాను హాలులో గాంధిగారు, కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యుల సమావేశము జరిగినట్లు తనకేమి తెలియదనిరి. ఈ విషయము కొన్నిపత్రికలలో యిటీవల ప్రకటింపబడెనని తెలుపక, తనకిదే మొదటి గాంధి తెలియవచ్చెనని తెల్పిరి.

సర్ రామస్వామిమదల్యారుగారు తన కుమారుడు డా॥ కృష్ణస్వామిగారితో కూడ మదరాసునకు బెజవాడ నిదుగ్గరోయికి.

### "తుంగభద్ర ప్రాజెక్టే రాయలసీమ కరువు పోగొట్ట గలదు"

దర్శమండలాల కరువుగూర్చి తెలుపక, ఆ ప్రాంతాల కరువు పోగొట్టుటకు తుంగభద్ర ప్రాజెక్టు పూర్తిచేయుట ఒక్కటే సాధనము. యుద్ధానంతరమువరకు పెద్ద కట్టడములు జరుగ కేరవు కాని, యీలోగా ప్రాజెక్టు ప్రారంభకార్యాలు జరుగుచున్నవనిరి.

సర్ ఎ. ఆర్. మదల్యారు పత్రికావిలేఖరులతో ఆహార సమస్యగూర్చి ముచ్చటించుచు, ఇంగ్లాండులో ఆహార పదార్థముల పంపకము సులభముగా జరిగి, సమస్య పరిష్కరింపబడెననియు, అచ్చటచ్చట అన్నివస్తువులు విదేశాలనుండి దిగుమతి అగుచు కనుక కేవులలో సంఖ్యలబట్టి పరకు కంట్రోలు చేయవచ్చును. కాని ఇండియాలో అట్లు కాదనిరి. ఎంతపండునో ఎంతరేకంతకావాలో సరిగా తెలియదు.

ఆంధ్రదేశములో దేశపరుగు పరికి క్రొత్త పంటలు వస్తాయి కనుక నెల్లూరు జిల్లాలకు సంబంధించి యుండరు కాని తిరుచాంపూరు కొబ్బరిచెట్లను కొపాడాలనిరి.

మనకు మున్ముందు కోస్తా ఆంధ్రులు రాయలసీమ శిక్షణలెనియు, అట్లు జరుగువరకూ తదితర కార్యక్రమముల నన్నిటిని నిలిపియుంచవలెననియు కోరిరి. నాయకులు సమభావ మొసంగుచూ, సోదరాంధ్రులగు రాయలసీమవాసులు అభివృద్ధికై సర్ విజయరాగారు కంకణము కట్టుకొనినారనియు, శతాబ్దముండి తీరని సమస్యయగు తుంగభద్ర ప్రాజెక్టు సమస్య ఆంధ్ర సోదరులపక్షభావముతో, సహకారముతో, ఇకముందు నిర్ణయించి తీరవలసియున్నదనీ, ఇతర వాంఛితములు నంతవరకూ నిలిపియుంచుట ప్రాజ్ఞతకాదని వ్యక్తపరచిరి. ఔ మ నివారణ కార్యక్రమమును "ఆంధ్ర సహాయసేవ" అనుపేరుతో కాక, స్థానికముగా వ్యక్తపరిచి ఒక నివారణ సంఘముద్వారా జరుపుచుండవలెనని మృత్యుంజయ శాస్త్రిగారు సూచించిరి గాని ఈ సూచనను విడి అంగీకరించలేదు.

# నూలు, వస్త్రములకు గరిష్టధరలు సరుకువిడుదలకు గడువు హెచ్చింపబడదు

### నూలు, వస్త్రముల గరిష్ఠధరల వివరము

| గుడ్డ రకు | జెండ్లు (ఇంచీలు) | పొడుగు (గజాలు) | కూలం (పౌనులు) | పడుగు నూలుసెం. | నేత నూలుసెం. | రీడ్ (Reed) | పిక్కు (Picks) | నిర్ణయింపబడిన ధర. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. నలవ మల్లీమల్ | 43 | 20 | — | 40 | 50 | 52 | 44 | రూ. 12 7 0 శాంతు |
| 2. కోరాలాంగ్‌క్లాత్ | 43 | 38 | — | 30 | 40 | 64 | 64 | ,, 27 4 9 ,, |
| 3. కోరా పెపరుసు గుడ్డ | 43 | 38 | 11½ | 20 | 22 | 48 | 48 | ,, 25 5 6 ,, |
| | | | | | | | | లేక పౌ॥ 2 3 0 ,, |
| 4. కోరా ధోవతులు | 44 | 10 | — | 70 | 90 | 64 | 56 | రు. 7 12 9 ,, |
| 5. నలవ లాంగ్‌క్లాత్ | 38 | 40 | — | 20 | 30 | 56 | 48 | ,, 21 7 3 ,, |
| 6. కలర్డు పాప్లిను | 29 | 20 | — | 40 | 40 | 80 | 48 | ,, 12 10 9 ,, |
| 7. నలవ పెళ్లిధోవతులు | 46 | 8 | — | 70 | 90 | 64 | 52 | ,, 6 7 3 ,, |
| 8. రంగు పీరేలు | 42 | 5 | — | 20 | 30 | 40 | 22 | ,, 3 2 9 ,, |
| 9 నలవ మల్లీమల్ | 43 | 20 | — | 32 | 36 | 64 | 44 | ,, 13 2 6 ,, |
| 10. కోరాడ్రిల్ | 27 | 40 | 14½ | 12 | 10 | 75 | 42 | ,, 24 6 0 ,, |
| | | | | | | | | లేక పౌ॥ 1 10 9 ,, |
| 11. కోరా లాంగ్‌క్లాత్ | 43 | 38 | 11 | 12 | 10 | 48 | 44 | రు. 24 6 0 ,, |
| 12. పరీక్ | 44 | లేక 45 | 22½ | 8 | 14 | 14 | 40 | 36 ,, 14 10 0 ,, |

బొంబాయి, ఆగస్టు 19:—

టెక్స్‌టయిలు కంట్రోలు బోర్డువారి అంగీకారముతోను, ఇండియా ప్రభుత్వమువారి ఇండస్ట్రీసువిభాగ పక్షమయినశాఖ అనుమతితోను టెక్స్‌టయిలు కమిషనరు ఈ క్రింది ప్రకటన గావించియున్నాడు:—

టెక్స్‌టయిలు కంట్రోలుబోర్డు ఉపసంఘముల సలహాలకనుసరించి ఈ క్రింది పట్టిక నాలుగవ మార్కెటులో అధికముగా చలామణి యగుచున్న కొన్నిరకముల నూలుపను, బట్టలపను గరిష్ఠధరలు నిర్ణయింపబడినవి. బోర్డువారు ఈ పట్టికను పీలైనంతవరకు, సాధ్యమైనంత త్వరలో విస్తరించి మార్కెటులో విపారనుగా చలామణి అగుచున్న రకముల నన్నిటిని చేర్చెదరు.

మిల్లులనుండి విడుదలయగు సరుకు యొక్క గరిష్ఠధరలు ఈ క్రింది విధముగా నుండును. బట్టలను నూలును ఈ ధరలకు గాని, చిల్లరగానైనతో రవాణా ఖర్చులు, ఇతర ఖర్చులపేరు, భారతదేశమంతట గరిష్ఠధరలకు 100 కి 15 వంతులకు మించరాదుగాని అమ్మబడెనని అంగీకరింపబడినది. ఖర్చులు 100 కి 5 వంతులు మించవు. కనుక గరిష్ఠధరకు 100 కి 20 వంతులు మించకుండ అమ్మబడెను.

### కాంట్రాక్టు సరుకుల ధరలు

1943 సం॥ ఆగస్టుగాను, తదనంతరమును జెలిపరి చేయుటకు కాంట్రాక్టు జరిగి ఈ కాంట్రాక్టు ప్రకారము జెలిపరికాని సరుకుల విషయమున, ఈ ప్రకటన చేసిన తరువాత జెలిపరి చేయబడు సరుకుల ధరలన్నియు పైని ఉదహరింపబడిన గరిష్ఠ ధరలకు లోబడి చేయుటకు గూడ అంగీకరింపబడినది. మిల్లుల నుండి ఈ పోకర్యములు పొందు వర్తకులు తమకుద్ద కొనుచుండికిగూడ యిట్టి పోకర్యములు లిమ్మనట్లు చూచుటకు టెక్స్‌టయిలు బోర్డువారు ఒడంబరిచి. కనుక ప్రజలకు పైధరలకు సరుకు [illegible]

### వృత్తుత్వముపారు అమ్మదురు

నిలవసరకు విక్రయము విషయమై ఉత్తరువులో నిర్ణయింపబడిన తారీఖులకు నూర్చుటకు ప్రభుత్వము వారు నిరాకరించిరి. పనస, లేదు సరుకుల నమ్ముటకు వర్తకు లెంత ప్రయత్నించినను ఆగస్టు 31 తేదీన విప్పనిబట్టలజోళ్లు, నూలుదేళ్లు వారి వద్ద నుండుట తటస్థింపవచ్చును. ఇట్టి బట్టను

(4 వ పేజి చూడుడు)

### సూటు ధరలు

10 పౌనుల కట్టల ధర.

1. 10 వ నెంబరు మార్కెటు రు. 13-10-6
2. 20 ,, ,, రు. 17-6-9
3. 30 ,, ,, రు. 21-7-3
4. 40 ,, (ఇండియాను) రు. 23-5-6

# మెసినాసంధికి ఇరువైపుల ఫిరంగి బారులు

### సిసిలీలో రెండు జర్మను డివిజనులు నష్టం

ఉత్తరాఫ్రికా, ఆగస్టు 19:—

సిసిలీలో యుద్ధం సమాప్తమైనది. ఇటలీ దక్షిణభాగంలోని పన్నెండు భూభాగం మీదుగా పారిపోవుచున్న జర్మను సేనలపై నిన్నటి దినమంతయు మిత్రవిమానాలు నిరంతరంగా విధి విరామంలేకుండా బాంబులు వేయుచుండెను. అనటి రైలు రోడ్లు, రంగేనలు రస్తాలు, రేవులు సర్వనాశనం చేయబడెను.

అమెరికను యుద్ధనౌకలు నిన్న ఇటలీ కోస్తాలోని బియోయియా టారోమీదను పార్శ్వమీదను ఫిరంగులను కాల్చుచున్నవి. బియోయియా సింధుశాఖలో బ్రహ్మాండముగా బ్రేలుదుశబ్దములు విన్పించెను. సంతెవలమీదను, విద్యుచ్ఛక్తి యంత్రాగారములు మీదను ఫిరంగులు కాల్చబడెను. ఇటలీ రేవులమీద అమెరికను యుద్ధనౌకలు ఫిరంగులను కాల్చుటకిదియే మొదటిపర్యాయం.

మెస్సీనా జలసంధికి యిరువైపులనుండి యు ఉభయ పక్షములవారును ఫిరంగులను అస్తవ్యస్తంగా కాల్చుచున్నారు.

### సిసిలీలో శత్రుసైనికనష్టం

సిసిలీ యుద్ధంలో గాయపడినట్టి, జైదీలుగా పట్టబడినట్టి, పాతులైనట్టి ముత్తు జర్మనుసేన రెండు డివిజనులవరకు కలదని అంచనా వేయబడెను. ఇటాలియనులకు 5 వ సైన్యం యావత్తు నాశనమైంది. ఇటాలియనులు తాలూకు 6 వ సైన్యానికి ఇది సరిగా సరియైన మైనది. దానిలో 130 వేలమంది ఇటాలియను సైనికులు కలరు. అది 9 దివిజనులుగా విభజింపబడెను. ఈ 6 వ సైన్యానికి 1700 ఫిరంగులు 150 టాంకులు కలవు.

చాలా జర్మనులాంపులు మిత్రసేనలకు వశమైనవి.

### ఈడెను మాటలకు అభినందనము

ఎడిన్‌బరా లండన్ మాత్రలో గెల్చుండినందుకు యీ నిమిషమునకు నేనాని అభినందించుచు జాతీయ పత్రికలగారు ప్రెసిడెంటు రూజ్‌వెల్టుగారికి సందేశములను పంపిరి.

# భారత అసెంబ్లీ సమావేశము గింపు

ఢిల్లీ, ఆగస్టు 19:—

భారత అసెంబ్లీ సభలో యీనాటి కూడా ఢిల్లీ విశ్వవిద్యాలయము కిల్లు ఈ పేర పథకము మీదనే చర్చ జరిగెను. రేపు యీ నెల 24 వ తేదీన పరిమళ్ పాలనిస్తే బహుశా అ నాటి అసెంబ్లీ సమావేశము కూడా ముగిస్తారనిస్తే సభ్యుల సంభాషణలవల్ల తెలిసింది.

# వారాంతంలోపల పడమ ఐరోపావైగా దండయాత్ర

క్విబెక్, ఆగస్టు 19:—

అచ్చగా విమానజాడులవల్ల యుద్ధములో విజయము సాధించు పద్ధతిని మిత్రమండలి సైనికాధికారవర్గము విడనాడినదనియు. పడమటి యూరోపులోనికి సేనలను పంపి, పడమటివైపునుండి జర్మనికి అపాయము తెచ్చిపెట్టుటకు నిశ్చయించినదనియు తెలియుచున్నది.

ప్రపంచయుద్ధగతిని మిత్రమండలికి అనుకూలముగా మార్చివేయు నిర్ణయములు క్విబెకు సమావేశములో జరుగుచున్నవి. ఈ వారాంతంలోగా ఈ నిర్ణయములు అమలు జరుగగలవు. బ్రిటను కెనడా అమెరికా సంయుక్త రాష్ట్రముల సైనికాధికారులు కూడి జర్మనీని అణగద్రొక్కుటకు ఏయే రీతిగా యుద్ధము సాగించవలె నను విషయ సంబంధించిన వివరముల నన్నిటిని చర్చించి నిర్ధారణచేసిరి. చర్చిలు రూజ్‌వెల్టు గార్లు వీటిని ఆమోదించుటయే తరువాయి వాతిఫలితం యుద్ధరంగములలో బంటనే వ్యక్తమగును.

### హాల్‌గారి రాక

అమెరికా సంయుక్తరాష్ట్ర విదేశాంగ మంత్రియగు కార్డెల్ హాల్ గారు తమ రాజకీయ సలహాదారులలో ఒకరగు జేమ్స్ సి. డేవిస్‌గారితో సహా, లేడు క్విబెకు రాగలరు. యుద్ధానికి సంబంధించినవిషయములలో అమెరికా సంయుక్తరాష్ట్ర విదేశాంగ శాఖవారు జేమ్స్‌డేవిస్‌గారి సలహాలనే ముఖ్యముగా గైకొనుచుందురు. క్విబెక్ చర్చలలో తమ శాఖవారి సహాయము అవసరమైనచో, అట్టి సహాయము చేయుటకే తాము క్విబెకు రావలసొన్నట్లు కార్డెల్ హాల్‌గారు తెరుక పరచిరి.

ఉత్తరాఫ్రికాలో జీరో డీగాలుల ఆధిపత్యమున ఏర్పడిన ఫ్రెంచిదాస్యవిమోచన సంఘమును స్థాపించి, ఫ్రాన్సు బయటనున్న ఫ్రెంచిదేశముల వ్యవహారములను దానికి ఒప్పచెప్పుటను గురించి హాల్ గారు బ్రిటిషు విదేశాంగ మంత్రియగు ఈడెనుగారితో సంప్రతించగలరు.

ఈడెనుగారు చర్చిలు రూజ్‌వెల్టుగార్లతో విస్తృతరాత్రి కొన్ని గంటలసేపు మాట్లాడి మరల గురువారం ఉదయం కొన్ని గంటలు సంభాషణలు సాగించిరి. అట్లాంటిక్ ఛార్టరు మిత్రమండలి ఆచరణలో పెట్టుటకు ప్రకటనయేగాక యిటీవలనే నిర్ణయింపబడినదనియు యుద్ధానంతరము రష్యా అమెరికా సంయుక్తరాష్ట్రముల సర్వమందు సంబంధమును గురించి గూడ ప్రకటన వెలువరుగునియు రాయబారి ప్రత్యేకవిశేషము చెప్పవుచున్నారు.

### అస్సీను పక్షదేశములకు సంధిషరతులు

ఇంతవరకు శత్రుపక్షమునుండి ఇప్పుడు ఉద్యమము చాలించి మిత్రమండలితో రాజీపడగోరు దేశములకు మిత్రమండలి ఎట్టి ప్రత్యుత్తరము తెలియజేయ వలెనా క్విబెకు సమావేశంలో తీర్మానమైనట్లున్నది.

ఇంతవరకు చర్చలలో పాల్గొన్న ఆధికారులు లాక్కుపైనను ఫలాని అంశములు చర్చింపబడెనని కాని ఫలాని విషయము నిర్ణయించెనని కాని ఒక్క మాటయైనను చెప్పలేదు. సంపూర్ణంగా మౌనీభావము వహించియున్నారు. ఇక్కడనున్న పత్రికావిలేఖరులకు లెక్కలేదు. రష్యా వైపాల పత్రికల విశేషములకూడ చాలామంది కాదు కాని యున్నారు. సమావేశతీర్మానములను గురించి అతి ముఖ్యమగు వార్తలను వారు త్వరలో తమ దేశములకు పంపగలిగి యుందురు. మిత్రమండలిదే ధర్మపక్షమని శత్రువు బ్రమణుగునందున్న దేశములకు నమ్మకము పుట్టించు ప్రచారము విశేషముగా జరుగును.

### ఈడెను రష్యాపోవచ్చును

క్విబెకులో చర్చిలు రూజ్‌వెల్టుగార్లు సంధించిన సంభాషణలు విశేషమైనవి. కాని ప్రతిపక్షపు విదేశాంగమంత్రియగు ఈడెనుగారు మాస్కోనగరమునకు రష్యాపోవచ్చును.

### హిందువా, ముస్లిమా?

### శవ సంస్కారంగురించి హిందూముస్లిం రాజీ

కలకత్తా, ఆగస్టు 18:—

డా॥ మనగోవిందగారి ఉదయం దేహాన్ని దాలించారు. ఆ వ్యక్తిదేహానికి తమ తమ ధర్మశాస్త్రాల ననుసరించి అంత్యక్రియలు జరగాలని హిందువులు ముస్లింలు వివాదపడ్డారు. పదరు విషయం జిల్లా మేజస్ట్రేటు దాకా వెళ్లింది. 'చనిపోయిన మనగోవిందగారికి సంగతేలేదు', ఖాన్ బహదూర్ ముహమ్మద్ ఖాన్ (ఎస్. డి. ఓ.) కటక్ పురపాలకాధ్యక్షులైన పండిత్ మోతీలాల్ శుక్లగారి మధ్యవర్తిత్వానికి ఉభయులూ ఒప్పందమయ్యారు. 'రామనామ సత్యమో' అని హిందువులూ, 'అల్లాహో అక్బర్' అని ముస్లింలూ శోకలు వేస్తూ శవంవెంట పోగా ఎ. ఆర్. పి. ఉద్యోగులు ఆ కళేబరానికి హిందూ, ముస్లిం శాస్త్రాలకు మధ్య అంత్యక్రియలు చేశారు. అంతటితో వివాదము ముగిసింది.

ఈవార్త అధికారికత్వా ధ్రువపడలేదు. కాని విషయపరిజ్ఞానమగల ప్రముఖులందరు ఈడెనుగారి రష్యాప్రయాణము నిశ్చయమనియే అనుమానిస్తారు.

### ఇటలీని జయించుటకష్టసాధ్యంకాదు

సిసిలీవలె ఇటలీనిగూడ జయించుట సులభసాధ్యమనియు, సిసిలీని జర్మనులు రక్షించుటకు పూనుకొని ఎట్లు విఫలమనో రక్షులైరో ఇటలీలోను అదిధమగాని విఫలము కాగలదనియు మిత్రమండలి సైనికాధికారులు సమర్థించి పరిశీలనది. సముద్రాధిపత్యము విమానబలాధిక్యత గల మిత్రమండలి ఇటలీలో నేలిన్నవ కర్తవ్యమున గాని నేలిన్నవకు దక్షిణమునగాని తన ఇష్టమువచ్చిన చోట సేనను దింపగలదు. పర్వతమయమైన సిసిలీలో మిత్రమండలి తన బాంబు బలాధిక్యతను ఎక్కువగా వినియోగింపజాలకపోయెను. ఇటలీలోపూర్తిగా వినియోగింపగలదు.

ఇటలీని జయించుట కష్టమైన పనిగా గనబడుటలేదు. కనుక ఇటలీనుట అటుంచి పడమటి యూరోపులో ముందుగా మిత్రమండలి యుద్ధము ప్రారంభించినచో నమ్మకము ప్రబలముగానున్నది. ఇటలీద్వారా జర్మనీలో ప్రవేశించుట కన్న పడమటి యూరోపు ద్వారా జర్మనీలో ప్రవేశించుట సులభము.

అట్లయిన్న లేకపోయినా మిత్రమండలి ఇటలీని ఈరీతిగా హైన్నడించినచో. ఇటలీ వాసులు మతో యుద్ధము కోరలేరు. ఐనను జర్మనులు అన్నివిధ యుద్ధములకు తలపడిరి. ఆయుధబలముతోపాటు ధర్మబలము గల మాస్కోయము దయగుట నిలవలేకపరుపుపెట్టిరి. జర్మనులను తరిమి వేయుటకుగాను సిసిలీలో వారు క్రమించిన పట్టణములను ఖాళీ చేస్తూ వచ్చినను చేయవలసివచ్చెను. ఇటలీలో, జర్మనులైకులను పోరనిచ్చిన అక్కడను ఇదేప్రకారము జరుగును."

జాగ్రతగా వుండండి




...కొంతమంది వర్తకులు ఆఫ్‌గన్ స్నో ఖాళీ బుడ్లను పోగుచేసి, వాటిని మేలైనవి రకంస్నోతో నింపి ఆఫ్‌గన్ స్నో అని అమ్ముచున్నారు. ఈ అక్రమ అభ్యాసమునుండి మిమ్ము కాపాడుటకు సాధారణంగా గాజుబుడ్లను ప్రత్యేక కార్టన్లతో ప్యాకుచేసి, యీ స్నోను నలుపు, నీలుపులో మా ఇ. ఎస్. పి. సీలు, బొమ్మతో చూపిన మాదిరి అంటించుచున్నాము. ఆఫ్‌గన్ స్నోను కొనేటప్పుడు యీ సీలు, ప్యాకింగు లేదల్చకుండా వున్నది లేనిదీ చూచి మరికొనండి.

Manufactured by :
E. S. PATANWALA, BOMBAY.12.
SOLE AGENTS:-

PATANWALA LTD.
BOMBAY. 3.

రంగు.

నేత్ర ఎంపోరియములు
స్టోరులు
సొసైటీలు
బ్యాంకులు
వగైరాలు.
సందర్శింపుము.

అచట
చేనేత రంగుచీరలు
ధోవతులు, చొక్కా గుడ్డలు వగైరాలు
కంట్రోలు ధరలకు
దొరకును.

హామ్యుబ్యాండు

ముద్రాసు జ్యోతిలాం వీవర్సు ప్రొవిన్షియల్ కోఆపరేటివు సొసైటీ లిమిటెడ్, 158, హంటురోడ్డు, మద్రాసు.

## టెండర్లు

లచెరుకును సరఫరాచేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. ఆఖరు తేది 25-8-43. వెలకు దాదాపు 1500 టన్నులు కొనబడును. వివరములకు, మద్రాసు హోటల్సు అసోసియేషన్, 289, వైనాబజారు రోడ్డు, మద్రాసు.

## అమ్మకము

పూర్వపద్ధ మంచిస్థితిలోనున్న నల్లని తగరంతకుల సెకండ్‌హ్యాండ్ ఆయిల్ టిన్నులు భారీగా కలవు. కావలసినవారు మాకు వ్రాసి తెలిసికొనవచ్చును.

మోడి వనస్పతి మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, బెగమాబాద్ యు. పి

Modi Vanaspati Mfg. Co., Begamabad. U. P.

## ప్రకటన

అనంతపురంజిల్లాబోర్డులో 1943-44 సంవత్సరమునకు క్రింద కనిన పదవుల ఖాళీలకు, బ్రాహ్మణ, బ్రాహ్మణేతర, ముస్లిం, క్రిస్టియన్, షెడ్యూలుజాతి, యోగ్యతలుగలిగిన క్యాండిడేట్లు 5-9-1943 తేదీలోగా అగ్రహారమునకు దరఖాస్తులు పంపుకోవలెను. దరఖాస్తు నమూనాకు 0-1-6 కవరు శెక్రటరికి పంపి తెప్పించుకోవలెను.

1. సుపరింటెండెంటు, 2. హైస్కూలు యిన్‌స్పెక్టర్లు, 3. సెకండరీగ్రేడు టీచర్లు, పురుషులు, స్త్రీలు, 4. హయ్యరుగ్రేడు టీచర్లు (పురుషులు, స్త్రీలు) 5. యల్. టి. లేక బి. యి. డి. అసిస్టాంటులు, 6. ఓరియంటల్ అసిస్టాంటులు.

అనంతపురం జిల్లాబోర్డు ఆఫీసు, 17—8—43. } వైడి లక్ష్మయ్య, అధ్యక్షులు.

## జాతకఫలములు

మీ జనన తేదీ వేళగాని, ఉత్తరం వ్రాయునప్పుడుగాని, జాతకచక్రముల నకలుగాని పంపినచో, మీ శరీరాకృతి స్వభావములు-ధనాదాయము-సోదర సోదరీలు-మాతృసుఖము - విద్య - గృహ భూయోగములు - వివాహము - దాంపత్యానురాగము - సంతానము - పితృ సౌఖ్యము-ఆయుర్దాయము - ఏ వృత్తివల్ల జీవనం చేయునదియు - లాభాలాభములు - వ్యయం - మొదలగు అంశములతో రు 3-0-0 లకు V. P. చేయబడును. ఇది నచ్చినచో పూర్తి జాతకమునకు ఆర్డరు యిచ్చిన, దశాంతర్దశలతో కూడా వ్రాయుటకు రు 10-0-0 లు అవును. ఒక సంవత్సర ఫలం సహితమున రు 1-0-0 మాత్రమే వారిగా సంవత్సరానికి రు 3-0-0.

ఇంకా వివరములకు మా కట్టుపట్టికి వ్రాయవలెను.

ప్రొఫెసర్ వి. కె. శర్మ, శర్మ జ్యోతిషాలయం, విశాఖపట్నం.

మరణించినవారితో మాట్లాడుట

మృతిజెందిన మీ బంధుమిత్రులతో మాట్లాడవచ్చును. వారి సహాయంతో మీకార్యక్రమము నెరవేర్చుకొనండి. వివరాలు ఉచితం. బాబులు ఇంగ్లీషులో ALL INDIA SPIRITS BUREAU, P.B. 233, LAHORE. 1(2-111)

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమొచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పు గోదావరి జిల్లా.

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్‌స్యూరెన్స్ సొసైటీ లిమిటెడ్

హెడ్డాఫీసు - మద్రాసు.

1942 సం॥రపు ఫలితాల సంగ్రహం

| | |
|---|---|
| ప్రీమియం రాబడి | రూ. 3,83,022-12-0 |
| తనిఖీఖాతాకు చేర్చినది | రూ. 2,82,421-8-5 |
| తనిఖీఖాతాకు | రూ. 12,90,484-1-7 |
| ఆస్తులు | దాదాపు 14 లక్షలు |

విద్యా, వివాహపు యుండోమెంటు పాలసీల ఆకర్షణీయమైన స్కీములను వ్రాసి తెలిసికొనుడు.

RANIPEN
KALES SALES ASSOCIATION


## గంటలపంచాంగం

స్వభాను సం॥ శ్రావణ బ॥ షష్ఠి 1943 సం॥ ఆగస్టు 21 శనివారం

శ॥ ప. మ 3-31 అశ్వి ఉ 10-50 భర్ణి ఉ 6-54 ల 8-28 కు.

బ॥ సప్తమి ఆగస్టు 22 ఆదివారం

అ॥ ప. మ 2-56 భర ఉ 10-58 కర్తిక రా 11-8 ల 12-46 కు. స్మార్తమాన్య శ్రీకృష్ణజన్మష్టమి.

# ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ శ్రావణ బ॥ పంచమి శుక్రవారము

## నూలు, బట్టల ధరలు

బట్టల ధరలకును నూలు వెలలకును గరిష్ఠప్రమాణమును నిర్ణయించుచు పెక్సులైలు కమిషన రిపుడు ప్రకటించిన యుత్తరువు నూలుబట్టల వ్యాపారమునం దిటీవల వ్యాపించియున్న సందిగ్ధస్థితిని చాలవరకు తొలగించును. ప్రభుత్వము వారు వీని వెలలకు పరిమితుల నిర్ణయింపదలచిరని దెలిసినప్పటినుండి యు, టోకుబట్టల వ్యాపారము ఇంచుమించు స్తంభించిపోయినది. ప్రభుత్వమువారు నిర్ణయింపదలచిన ధరలెట్టివో దెలియకపోవుటచే, వర్తకులు మిల్లులనుండి నూలునుగాని బట్టనుగాని బటువాడా చేసుకొనుటకు జంకుచుండిరి. నూలు లేక చేమగ్గములు గూడ మూలబడుటకు ప్రారంభించినవి. ఆగస్టు 31 వ తేదీకి దరిమిలాను బేళ్లరూపమున ప్రాతసరు కేమాత్రము వర్తకుల వద్ద నిలువయుండరాదని ప్రభుత్వము వారు గావించిన యుత్తరువు వర్తకులను మరింత భయపెట్టినది. ప్రభుత్వమువా రిపుడు, తాముద్దేశించిన గరిష్ఠధరలను ప్రకటించుటవలన వర్తకులికి ధైర్యముతో వ్యాపారమును సాగించుకొనవచ్చును. ఇంతవరకును మిల్లులనుండి బటువాడా చేసుకొనని సరకునకు గూడ కొత్త గరిష్ఠధరల ప్రకారమే లెక్క గట్టించి ఇప్పించుటకును, వర్తకుల వద్ద 'బేళ్ల'లో నిలువయున్న సరకును సరసమగు ధరకు తామే కొనుటకు హామీచేయుట వలనను, వర్తకులు అనవసరముగ నెట్టి నష్టములకును గురికాకుండ ప్రభుత్వము వారు సదుపాయ మొనర్చిరి.

కాని, కమిషనరుగారి పుడు నిర్ణయించిన గరిష్ఠధరల గాంచినచో ప్రజాబాహుళ్యము మాత్ర ముత్సాహము జెందుటకెట్టి యవకాశమును గనుపింపదు. గత రెండు వత్సరములలో, అందును ముఖ్యముగ గడచిన 14 వెలలలో బట్టలధరలు అకారణముగ, విపరీతముగ హెచ్చిపోయినవి. సంగ్రామారంభపు వెలలతో పోల్చినయెడల నివి కొన్ని సందర్భములలో అయిదు రెట్లు గూడ హెచ్చెను. ఈ వెలలు తగ్గించి, ప్రజాబాహుళ్యమున కందుబాటులోనికి దెచ్చినగాని, భరింపశక్యము గాదని దేశము గగ్గోలు పెట్టినది. అందుచే భారతప్రభుత్వవ్యాపారము, బొంబాయియందు ప్రసంగించుచు "చౌకబట్ట ఒక్క పేరలకే గాదు. ప్రజలందరకు గూడ బట్టను చవుక ధరలకందుబాటుచేయుట ప్రభుత్వం వారి లక్ష్య"మని ప్రకటించినపుడు ప్రజలందరు తమకష్టములుగట్టుకున్నవని గంపెడంత యాశ పెట్టుకొనియుండిరి. ప్రభుత్వమువా రిపుడు ప్రకటించిన గరిష్ఠధర లాయాశను చాలవరకు శిథిలమొనర్చును. ఈ గరిష్ఠధరలు, మూడు నెలల క్రిందటి బజారు వెలలకంటె కొంచెము తక్కువగ నున్నవను మాట నిజమే. కాని ప్రజల శక్తికి మాత్రమింకను చాల అతీతముగనే యున్నవి. ప్రత్తిధరలతో పోల్చినయెడల, నింత హెచ్చుధరలకు అవసరము గూడ్కక నుపిలవదు. 1939 సం॥తో పోల్చినయెడల నేటి ప్రత్తిధరలు మూడు రెట్లు మాత్రమే హెచ్చెను. కార్మికుల వేతనములు మొదలగునవి రెట్టింపుగనైన హెచ్చలేదు. కనుక, న్యాయముగ జూచినచో, బట్టల ధరలిపుడు రెండు, రెండున్నర రెట్లకంటె నేమాత్రము హెచ్చనక్కరలేదు. అయినను సంగ్రామారంభపు రోజులలో రు 3-8-0, రు 5, రు 7 వెలలు గల 10, 20, 40 నెంబర్ల నూలుకు ప్రభుత్వమువా రిపుడు రు 13-10-6 లు, రు 17-8-9 లు, రు 25-5-6 లు చొప్పున గరిష్ఠ ధరల నిర్ణయించిరి. పౌను 1-కి 8—10 అణాలలోనుండెడి బట్టలకు రు 1-10-9 నుండి రు 2-3-0 ల వరకును ధరల కనుమతించిరి. వెనుకటి ధరలకంటె నివి ఇంచుమించు నాల్గు రెట్లు. ఇనియైనను, మిల్లులు విక్రయించుటకు ధరలు మాత్రమే. రవాణా చార్జీలక్రిందను లాభములక్రిందను, మధ్యవర్తులు వీని కింకను నూటికి 20 వంతుల వరకు చేర్చవచ్చును. వానిని కూడ కలుపుచో ప్రజలిపుడు "దుర్భరమ"ని గోలపెట్టుచున్న విపరీతపు ధరలకును వీనికిని వ్యత్యాస మత్యల్పము. వీనికంటె, కొన్ని సందర్భములలో వర్తకులు తమంతట తాముగ గత రెండు మాసములలోను తగ్గించిన వెలలే సరసముగ నున్నవి.

ప్రభుత్వమువా రిపుడు నిర్ణయించినది గరిష్ఠపు వెలలు మాత్రమే ననియు, వీలగుచో మిల్లుయజమానులింతకంటె తక్కువ వెలలకు విక్రయించుటకు ప్రతిబంధకము లేదనీ అధికారులు చెప్పవచ్చును. కాని ప్రభుత్వమువారు సరసమగు వెలయని నిర్ణయించిన పిదప, మిల్లుయజమానులు అంతకు తక్కువ ధరలకు విక్రయించుటకు యత్నించుట చాలా అరుదు. ఈ ధరలనే స్థిరపరచుటకు వారుగూడ యత్నింతురు. కనుక, ప్రజలందరకు సరసమగు ధరలకు బట్టల నందుబాటు చేయు ప్రయత్నము దీనితో, తాత్కాలికముగనైన భగ్నమొనర్పబడెను. పెక్సులైలు బోర్డువు ఇంచుమించు మిల్లు యజమానులతో నింపివేసినపుడే, "చవుకబట్ట నష్టయి" విధానమును వారు భగ్నమొనర్చెదరనను అనుమానమును పలువురు వెల్లడించిరి. అదియే నిజమగుచున్నది. ప్రభుత్వము వారీబట్టలసమస్యను సరిగ పరిష్కరింపవలె ననినచో నీ గరిష్ఠపు రేటు నింకను చాలవరకు తగ్గింపవలెను. ఇందుకుగాను పెక్సులైల్ బోర్డు నందు చేనేత పారిశ్రామికులకును, ప్రజాప్రతినిధులకును తగినంత ప్రాతినిధ్య మొసగుటవసరము.

## ఇటలీ దక్షిణాగ్రం శత్రుసేన ఖాళీచేస్తోంది

### సిసిలీనుంచి ఫిరంగిగుండ్ల వర్షం

అల్జీర్సు, ఆగస్టు 20:—

ఇటలీ దక్షిణాగ్రములోని రెగ్గియోడి కాలాబ్రియావద్దకు అక్షసేనలుచేరెను. కాని, ఆ ప్రదేశమునకూడా ఖాళీచేసి అచటినుండి 20 మైళ్లు ఉత్తరంగా ఉన్న పాల్మికి ఆశ్రయసేనలు వెనుతిరిగెను.

ఇటలీ దక్షిణాగ్రముమీద మిత్రవిమానాలు నిరంతరంగా బాంబులు కురిపిస్తున్నాయి. సిసిలీకోస్తానుండి నిరంతరంగా ఫిరంగులను బాగుచేసి తూలుస్తున్నాయి. ఇటిగాక అమెరికను యుద్ధనావలుకూడా సముద్రమీదనుండి ఫిరంగులను కాల్చుచున్నవి.

రష్యా యుద్ధం:

## ఖార్కావుప్రదేశమున జర్మను తిరోగమనం

### స్టారయా రస్సావద్ద యుద్ధప్రారంభము

మాస్కో, ఆగస్టు 19:—

"ఖార్కావుకు చుట్టు ప్రక్కల స్థలములనుండి జర్మను సైన్యం టాంకు డివిజనులతో సహా పారిపోవుచున్నది. ఈ తిరోగమనం చాలా విస్తారమైన ప్రదేశమునుండియే గాని ఏదోఒక స్థలమునుండి మాత్రమే కాదు కాబట్టి మాకు నిన్న చేకూరిన విజయము స్వల్పమైనదని త్రోసివేయదగినదికాదు" అని రష్యను రేడియో బుధవారము రాత్రి ఒక ప్రకటన చేసెను.

రష్యను సైనికదళములు ఖార్కావు నగరము చుట్టుబిగియుచున్నది. గాయపడి ఇప్పుడే కొట్టిన తేరుకొనుచున్న సైనికులను కూడ నగరరక్షణకుగాను శత్రువు నియమించుచున్నాడు.

### రెండు రైలుమార్గముల కొరకు పోరాటము

ఖార్కావు నుండి బయటకు పోవు రైలుమార్గము లిక రెండుమాత్రమే, జర్మనుల చేతిలో మిగిలియున్న వి - ఖార్కావు నుండి క్రిమియా నకు పోవుమార్గము, ఖార్కావునుండి నీప్రోపెట్రోవస్కుకు పోవుమార్గము. వీటి రెండిటిని గూడ ఛేదించుటకు రష్యనులు ప్రయత్నము మొదలుపెట్టిరి. ఖార్కావుకు 10 మైళ్ళ ఆగ్నేయమువరకుఇవి ఒకే మార్గంగా నుండి, అచ్చట రెండుగా చీలుచున్నవి.

విమానపోరాటములు టాంకు యుద్ధములు తీవ్రతరములైనవి.

ఖార్కావుకు ఆగ్నేయమున చుసరేవు నుండి ముందుకు వచ్చిన సోవియటులేగ, జిమీవు ఆక్రమించుటతో ఆగలేదు. జిమీవును పట్టుకొను కార్యంలో డాన్‌టెట్సునది ఒడ్డు చాలా మేరను శత్రురహిత మైనదిగా చేసెను. జిమీవునుండి ఖార్కావు-క్రిమియా రైలుమార్గమున గల లోజవయా వంకకు సోవియటు బలము ఉరవడిగా వచ్చుచున్నది.

### కీవు మార్గములపై రష్యనుల దృష్టి

యూక్రేను ముఖ్యపట్టణమగు కీవు వంకకు సుమీమీదుగా ఒకరైలు మార్గమున, పోల్టావామీదుగా నొక రైలుమార్గమును గలవు. సుమీ ఖార్కావుకు ఉత్తరమువైపు పోల్టావా ఖార్కావుకు దక్షిణ. సుమీ పోల్టావాలనుకైవసము చేసికొని కీవుకు పడమరగా పోవు ఈ రైలుమార్గముల రెంటిని స్వాధీన పరచుకొనుట సోవియటు లక్ష్యము. యూక్రేను లో బొగ్గు ఇనుము పరిశ్రమలకు నిలయమగు నీప్రోపెట్రోవస్కుకు పోవు రైలుమార్గము చేజిక్కిన మహత్తరము సోవియటుసేన నీప్రోపెట్రోవస్కు వంకకు పురోగమనము ప్రారంభించును.

### లెనిన్గ్రాడు రంగం

లెనిన్గ్రాడు రంగంలో ఇల్మెన్ సరస్సు వద్ద స్టారయా రస్సా పట్టణమును రెండు వైపుల నుండి కత్తెర వ్యూహముగా వచ్చి నొక్కివేయుటకై చాలాకాలమునుండి యోచించి నిశ్చయించుకున్న కార్యక్రమమును అమలుపరచుటకు రష్యనులు ప్రారంభించినట్లని జర్మనులేడియో ఇట్లు బయటపెట్టినది. "స్టారయారస్సాకు ఉత్తరమునను దక్షిణమునను నలువైపుల మధ్యాహ్నం రెండువందల రష్యన్ టాంకులు యుద్ధమునకు నడచెను. నేటి ఉదయం యుద్ధము తీవ్రతరమైనది.

నిన్న రష్యాలో అన్ని రంగములలోను 90 జర్మను విమానములు కూలినవి.

## ఆక్రమిత రాజ్యాలలో మిత్రసేనానుల ప్రభుత్వం

లండను, ఆగస్టు 19:—

ద్వితీయ యుద్ధరంగమును సాగించుటకు కావలసిన సైనికోద్యోగులను తయారుచేసి కాలేజీకి అధికారియను ఒకసేనాని యిట్లు చెప్పెను.

యూరోపు ఖండంమీదకు మిత్రసేనలు దండయాత్ర సాగించి కొన్ని ప్రాంతాలను ఆక్రమించినప్పుడు, ఆ ప్రాంతాలలో తాత్కాలికంగా మిత్రమండలి సైనికాధికారులే ప్రభుత్వంచలాయిస్తూ ఉంటారు. న్యాయబద్ధమైన ప్రభుత్వము అనుట ఏర్పడినప్పుడు, ఆ ప్రభుత్వమునకు పరిపాలనాధికారము ఒప్పజెప్పబడును. అంతవరకు మిత్రమండలి సైనికాధికారులే పరిపాలన చేస్తూ ఉంటారు.

ఉత్తరాఫ్రికాకు, సిసిలీకి పంపబడిన సైనికోద్యోగులు చాలామంది యీ కాలేజీలో శిక్షణపొందినవారై యున్నారు. ఈ విధంగా శిక్షణపొందిన వారిలో అమెరికనులు, కెనడా దేశీయులు, దక్షిణాఫ్రికావారులు, ఇతర మిత్రరాజ్యాలవారు కలరు. ఇంకా కొందరు శిక్షణ పొందుచున్నారు.

## భారత - సింహళముల సన్నిహిత సంబంధం

### తమ ఉద్యోగబాధ్యతలగూర్చి శ్రీ అనేగారి వివరణ

చెన్నపురి, ఆగస్టు 20:—

'భారతీయులు, సింహళులు బ్రిటిషువారి వాగ్దానములపై ఆధారపడి స్వతంత్రమును పొందకలసియున్నది. మన రెండు దేశములు కలసి ఏకకంఠముతో ఆడిగిన అది మనకు అందరానిదికాదని నా అభిప్రాయము.' అని సింహళమున భారతప్రతినిధిగా వెళ్లుచున్న శ్రీ ఎం. ఎస్. అనేగారు నిన్నరాత్రి వై. ఎం. సి. ఎ. లో జరిగినవిందులో చెప్పిరి.

ఇరుదేశములయందలి అధికారులతలకలసి కూర్చొని మంచిచెడ్డల పరిష్కరించుకొన్నచో ప్రభుత్వముల వ్యవహారము సులభమగునని స్వతంత్రము కలిగినను, వంకెత్తు తనమునగాక కలిమిడిలో ప్రయోజనమున్నదని అనేగారు చెప్పిరి.

### భారత సేవాసంఘంవారి విందు

శ్రీ అనేగారికి భారతసేవా సంఘసభ్యులు నిన్నసాయంత్రం రాయపేటలో తేనేటి విందు చేశారు.

శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు స్వాగతమిస్తూ ఇల్లా చెప్పారు: "మీరు దక్షిణ భారతంలోని కొందిశీకులకు మీ చేత సైనంతవరకు చేసిన సేవకు కృతజ్ఞులము. మీ నూతనోద్యోగమువలన మీకు అభినందనములు. భారత ప్రభుత్వమునకు 'పేర్లను' పెట్టుటలో ప్రత్యేకమైన నేర్పుగలదు. ఏదేశాలలోని భారత ప్రతినిధులను కొన్నాళ్లు ఏజంట్లు అనిరి. ఆపై ఏజెంటు జనరల్, హైకమిషనరు, అంబాసిడర్, రిపబ్లిక్ టివ్ అని పేర్లనిరి. ఇవిగాక గవర్నరు జనరల్ ప్రత్యేక ఆజ్ఞాయిషీ క్రింద వస్తర్నల్ ఎఫేర్సుశాఖ ఒకటి ఉన్నది. దీనిస్థాపనలో దురుద్దేశ్యములకలదు. మీ ఉద్యోగవిధులేవో మాకు తెలియదు. ఆశాఖవారు మటుకు మీ చర్యలలో జోక్యమును కల్గించుకొనకుండ మీరు చూచుకొనగలరను విశ్వాసము మాకుకలదు. ఇక సింహళ మందలి భారతీయుల, కార్మికుల పాకుల విషయమై మీరు శ్రద్ధతీసుకొని వారికి న్యాయము జరుగునట్లు చూచెదరుగాక. సింహళ భారతదేశముల స్నేహమును మరింత పెంపొందించుటకు మీరు తోడ్పడెదరని ఇతర అధినివేశాల రాయబారులకు మీపోరాటక్కువకారాదనిరి.

### శ్రీ అనేగారి సమాధానం

శ్రీ అనేగారిల్లా సమాధాన మిచ్చారు. "మీ ఆదరవాక్యములకు కృతజ్ఞుడను. శ్రీ రావుగారు తెలిపిన వివిధాంశములకు నూర్మడి విషయములకు సమాలోచితమగు సమాధానము నేనిప్పుడు ఇవ్వలేక పోవచ్చును. నా ఉద్యోగమునకు సంబంధించిన భాగములను 'ఇన్‌స్ట్రిమెంటు ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్స్'తో శ్రద్ధగా చూచితిని. సింహళ భారతి ప్రభుత్వముల మధ్యజరుగు నుత్తర ప్రత్యుత్తరములు నా కార్యాలయమునకు రాకుండపోజాలవు. ఒకతరి ప్రభుత్వం అధమర్ణుడనైనన్నదను విమర్శకు గురి అయినను విదేశస్థ భారతీయుల విషయమున ప్రస్తుతము ప్రజలయొక్క ప్రభుత్వముయొక్క దృష్టి ఒకవిధమున యున్నది. ఇందుకు విదేశాంగ సభ్యుడు అసెంబ్లీలో చేసిన ఉపన్యాసమే నిదర్శనం. సింహళ భారతదేశముల సంబంధము సన్నిహితమగుటకు, శాశ్వతమేరకు కృషియొనర్తును. స్నేహసంబంధముల విరతర మొనర్చుటకు పాటుపడెదను. సింహళ మందలి భారతీయులకు ఇతరులతో పాటు న్యాయము జరుగవలెననియే మనము కోరుచున్నాము. మన మేమియు ప్రత్యేకరక్షణలడుగుటలేదు. అందువల్ల సభ్యజాతులలో సమానహక్కుల నిమ్మని మనమడుగుటలో విపరీతములేదు."

## జపానుతో యుద్ధము

### బ్రిటిషు అమెరికనుసహకారం

వాషింగ్టను, ఆగస్టు 20:—

బ్రిటిషుసైనికదళసేనాధిపతి విమానదళాధికారులు వాషింగ్టనువచ్చిరి. "జర్మనీని అణగద్రొక్కినతర్వాత జపానుతో పోరుటకుగాను బ్రిటను తనకున్న సైనికదళములను నౌకాదళములను విమానదళములను అన్నిటిని పంపగలదు." అని బ్రిటిషుప్రధాని చర్చిలుగారు పార్లమెంటులో చేసిన వాగ్దానమునుసరించి ఈ బ్రిటిషుప్రతినిధి వర్గము నియమింపబడెను. జపానుతో పోరువిషయములో బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రముల పరస్పర సహకారము ఏరీతిగా నుండవలెనో ఈ ప్రతినిధివర్గము విచారించగలదు. జపానుతో ఎచ్చటెచ్చట యుద్ధము సాగించవలెనను ఒక్క విషయము తప్పితే, ఆ యుద్ధములు సఫలయిలు, సఫలయిలపైనిలకలవాణ్ణి, చికిత్సా సౌకర్యములు, ఈ మొదలగు సమస్యల నన్నిటిని అమెరికా సంయుక్తరాష్ట్రముల సైనికాధికారులతో కలసిసమగ్రముగా నిర్ణయించును.

బ్రిటిషు ప్రతినిధివర్గమునకు నాయకులు మేజర్ జనరల్ లెడ్ బ్రిడ్జిగారు.

## జె. జె. సింగుగారి ప్రభోధం

(1 వ పేజీ తరువాయి)

యుద్ధానికి కావలసిన సామగ్రులను విస్తారంగా సమకూర్చుటకు ఇండియాలోని అన్ని పరిశ్రమాలయాలలో పనివారును అహర్నిశలు పనిచేస్తూనే వున్నారు. తూర్పుమధ్యరంగంలోను యితరరంగంలోను మిత్రమండలిసేనలకు కావలసిన సమస్తసామగ్రులను యిండియానుంచే పంపిస్తున్నారు. కాని యిప్పటికిన్నీ భారతీయులు మనఃపూర్వకంగా యుద్ధంలో సహాయంచెయ్యడం లేదు. భారతీయులకు మిక్కిలి విశ్వసనీయులైన నాయకులందరున్ను యిప్పుడుకూడా చెరసాలలలోనే వున్నారు. అందువల్ల భారతీయులకు అవిశ్వాసమున్ను ఆగ్రహమున్ను చాలా అధికమయినాయి. ఇండియాకు స్వాతంత్ర్యము నియ్యడానికి అంగీకరించని బ్రిటను దొరతనంవారు స్వాతంత్ర్యంకోసం తాము జరుపుతున్న యీ యుద్ధంలో భారతీయులు సర్వస్వమును త్యాగంచేసి తమకు సహాయం చెయ్యవలెనని కోరడంపరీతనర్యమనియే భారతీయులు భావిస్తున్నారు. జపానువారు చీనామీదికి యుద్ధానికి గిచ్చి నప్పటినుంచిన్నీ భారతీయులు జపానువారిని ద్వేషిస్తూనేవున్నారు. ఇండియాలోని అన్ని రాజకీయ పార్టీలలోను కాంగ్రెసు పార్టీయే మిక్కిలి గొప్పది. దీనికి జనసంఖ్యయున్ను పలుకుబడియున్ను మిక్కిలి హెచ్చుగా వున్నాయి. కాంగ్రెసువారి ప్రోత్సాహంవల్ల భారతీయులు అప్పటినుంచిన్నీ జపానుదేశపు సరుకులనన్నిటిని బహిష్కరిస్తూనేవున్నారు. ఇండియా తప్ప మరేదేశమున్ను జపానుసరుకులను బహిష్కరించియుండలేదు. ఇండియాలో కోట్లకొలది గావున్న భారతీయులకు కావలసిన ప్రోత్సాహమును కలుగజేసి యడలను ఇండియా మొదలైన అన్ని దేశాలకున్ను స్వాతంత్ర్యమును సమకూర్చడానికే నిజంగా యీయుద్ధం జరుగుతున్నదనగట్టినమ్మకము భారతీయులకు కలిగేలాగు చేసినయడలను జపానువారితో యుద్ధం చేయడంలో ప్రధాన జాయకత్వమును తామె వహించవలెనని కూడా భారతీయులు కోరుతున్నారు. ఈలాగు జరిగినయెడల తక్షణమె భరతఖండంలోని ప్రజలందరిలోను నూత్నమైన భావం విధిగా యేర్పడుతుంది. 40 కోట్లమంది భారతీయులున్ను మిత్రమండలికి సర్వవిధులా సహాయంచేస్తారు. వీరు యుద్ధరంగాలలోను ఫాక్టరీలలోను పొలములలోను కూడా పనిచేస్తారు. అతి సమర్థులైన పదకోటిమంది భారతయోధులతో కూడిన సైన్యమును అతి సులభంగానే సిద్ధపరచవచ్చును. భారతీయులు పరాధీనత నుండి తొలగించుకుందామనే పోలండు లక్జంబర్గు మొదలైన దేశాలకు స్వాతంత్ర్యమును సమకూర్చే నిమిత్తం భారతీయులు మనఃపూర్వకంగా యుద్ధంలో మిత్రమండలికి సహాయం చెయ్యవలెనని బ్రిటను దొరతనంవారు కోరితే దానికి భారతీయు లెన్నటికిన్నీ కూడా అంగీకరించరు. తమయిల్లను తమకుటుంబములను తమబంధువులను రక్షించేందుకు తాము యుద్ధం చెయ్యవలెనన్న గట్టినమ్మకమును వారికి కలుగజేసినయెడల, కార్మికులలో అత్యధికమైన త్యాగదీక్షను కలిగించవచ్చును. ఇంకా మీకు స్వాతంత్ర్యము లభించినదన్న వార్త వినగానే భారతీయులందరున్ను యెటువంటి త్యాగమును చెయ్యడానికిన్నీ లేశమైనా సందేహించరు. ఇంగ్లాండు రష్యా చీనా దేశాలవారివలె నేయిండియా దేశంవారు గూడా బాంబులను కురిపిస్తుండా పనిచేస్తారు. వారారీతిగా శత్రువులతో పోరాడి ప్రాణముల నర్పించడానికి తగినంత ప్రబలమైన ప్రోత్సాహమును మంత్రము వారికి కలుగజేయవలెను.

బర్మాకు సంపూర్ణ స్వాతంత్ర్యమును యిస్తున్నాము. ఇటువంటి బర్మా స్వతంత్ర దేశమునను అని జపాను ప్రధానమంత్రి టోజో యీ మధ్య ప్రకటించాడు. కాని బర్మావారికి జపానువారు చేసిన వాగ్దానాలపైని బర్మావారికి నమ్మకం కలుగలేదనిన్నీ బర్మావారిని జపానువారు సరిగా చూడడం లేదనిన్నీ రహస్య వార్తలవల్ల తెలిసింది మిత్రమండలి బర్మావారికి స్వేచ్ఛ యేమైనా వాగ్దానంచేశారా? తాము జపానుకు లొంగివుండలేక బ్రిటనకు లొంగివుండవలెను, అనే విషయమును నిర్ణయించుకొనవలసినవారు బర్మావారే కారా?

### బ్రిటను కర్తవ్యం

యుద్ధం ముగియగానే యిండియా సంపూర్ణస్వాతంత్ర్యమును కలిగివుంటుంది భారతదేశానికి తగిన రాజ్యాంగవిధానమును భారతీయులే నిర్ణయిస్తారు, అని బ్రిటను దొరతనంవారు వెంటనే ప్రకటించవలెను. భారతనాయకుల నందరినీ వెంటనే చెరసాలలలో నుంచి విడుదలచేయవలెను. ఇండియాలో సమస్తప్రజల విశ్వాసమును ప్రేమను అధికముగా బడయగలిగినట్టిన్నీ అన్నిపార్టీలకున్ను చేరినట్టిన్నీ నాయకుల తోకూడిన సంకీర్ణ మంత్రివర్గము వెంటనే యేర్పడవలెను. ఈలాగుచేస్తే అస్థిరత వెంటనే తొలగిపోతుంది. అటుతరువాత బర్మామీదికి యుద్ధానికి చెన్నైనేవలో అగ్ర సేనాధిపతిగా నుండవలెను. ఇండియా యుద్ధం:

## వైస్రాయి గారు

### మదరాసు రక్షణయేర్పాటులు తిలకించుట

మదరాసు, ఆగస్టు 20:—

వైస్రాయి దంపతులు లినిలిత్గోతో ప్రభువు, భార్యా నిన్నను మదరాసులో పలుశాఖలను దర్శించిరి. తీరికలేని కార్యక్రమ నిర్వహించిరి.

వైస్రాయిగారు సాయంకాలం కాన్మపాలిటను క్లబులో తేనీటి విందారగించిరి.

వైస్రాయి దంపతులు సాయంకాలం ఐలండు గ్రౌండ్సులో నగరరక్షణ సర్వీసులు, అంబులెన్సు ప్రదర్శనం తిలకించిరి.

నగరంలోని సివిలియన్ ఫైరు ఫోర్సుకు చెందిన 20 వివిధ దళములు పరేడులో పాల్గొన్నవి. మెడికలు కాలేజి దళము, ఎ. ఆర్. పి. వార్డనులు, స్త్రీ ఎ. ఆర్. పి. దళము, వైద్యోద్యోగులు, నర్సులు అందరు పాల్గొనిరి.

## జర్మనుప్రభుత్వపీఠం బర్లినువిడిచిపోయెను

లండను, ఆగస్టు 19:—

వోల్‌కిచరు బిమోబాకరు అను పత్రికలలో యీ క్రిందిరీతిగా ప్రకటింపబడెనని స్విజర్లాండులోని బర్నినగరమునుండి వార్త తెలియవచ్చినదని ఆల్జీర్సు రేడియో నేటి రాత్రి ప్రకటించెను:—

"జర్మనుప్రభుత్వ పీఠం యీవత్తు బర్లిను నగరమునుండి మరొకచోటికిపోయినది."

## బియ్యం, ధాన్యం ధరల నిర్ణయము

కలకత్తా, ఆగస్టు 19:—

బెంగాలులో బియ్యంధరను, ధాన్యం ధరను స్థిరపరచడానికి బ్రెంగాలు ప్రభుత్వం వారు నిశ్చయించారని అధికారులద్వారా తెలిసింది. దీనినిగురించి ప్రభుత్వవారు నిశ్చయించారని దే. ర. చట్టం కింద త్వరలోనే ఒకవుత్తరువు చేస్తారనిన్నీ యిప్పుడు మార్కెటులలో వీటికి వున్నధరల కంటే తక్కువధరలనే ప్రభుత్వంవారు నిర్ణయిస్తారనిన్నీ కూడా తెలిసింది.

స్థానంలో భారతసేవనే వుంచవలెను. ఇండియాకిప్పుడు స్వాతంత్ర్యం లభించింది. బర్మాకుకూడా స్వాతంత్ర్యం లభించేలాగు మీరు సహాయం చెయ్యడానికే మేమిప్పుడు బర్మాకు వచ్చామనియు, బ్రిటిషువారు ఇండియాకు స్వాతంత్ర్యమిచ్చారు. గనక వారు బర్మాకుకూడా స్వాతంత్ర్యమును యిస్తారని మీరు నమ్మివుండవచ్చును, అని భారతసైనికులు బర్మావారికి నచ్చజెప్పవలెను. ఈలాగుచేస్తే బర్మానుంచి జపానువారిని తరిమివేయడంలో బర్మావారు మనఃపూర్వకంగా మిత్రమండలికి సహాయం చేస్తారని తాను శపథంచేసి చెప్పగలనని సింగుగారు వ్రాశారు.

ఈలాగుచేస్తే ఆసియా ఖండంలోని ఇరాకు, ఇరాను, మలయా, సయాం, జావా మొదలైన ఖండములలోని అన్ని దేశాలలోను కూడా నైతికంగా బ్రిటిషువారిపట్ల ప్రజల సద్భావం చాలా అధికమవుతుంది. మిత్రమండలికి సహాయం చెయ్యడానికి కనీసపక్షం పది లక్షలమంది సంసిద్ధులవుతారు. మహాధీరులైన మన మిత్రులు చీనాదేశీయులకు బలం మరింత అధికమవుతుంది.

న్యాయమైన యీపనిని ఇండియాకు బ్రిటను దొరతనము జాగు చాలకాలము కిందటనే చేసియుండవలసినది. స్వాతంత్ర్యము పేరట యిప్పుడైనవారు తమ విధిని నెరవేర్చుస్తారా? ఈలాగుచేస్తే ఇంగ్లాండు దేశములో యిప్పుడు నాయకులుగా వున్నవారిపేర్లు చరిత్రలో స్థిరంగావుండిపోతాయి. ప్రపంచంలో అన్ని దేశాలవారున్ను కూడా వీరిని ప్రశంసిస్తారు. నైతికంగా ఇంగ్లాండుకు అత్యధికమైన గౌరవం కలుగుతుంది. ఆసియాఖండం అఖండవాసులకే అని జపాను వారంటున్నారు. దీని అంతరార్థం ఆసియాఖండం జపానువారికే అని అనడాని కేమీ సందేహంలేదు. కాని బ్రిటిష్ పైవిధంగా ప్రవర్తించిన అ ఒక్క

# కాల్షియా

బాల సంరక్షణి

పిల్లలకు కలుగు మలబంధకము, విరేచనము, పురుగులు, నొప్పి, జ్వరము, యాలుట, కళ్ళు, ఇంటి రోగములకు నివారిస్తుంది. పంతొమ్మిది సుఖవాయకముగా పేరుపొందినది. పిల్లలను బలాఢ్యులుగాను, చైతన్యవంతులుగాను చేయుచున్నది.

బుడ్డి ఒకటి ఖరీదు రూ. 1-4-0
పుస్తకము ఉచితము

కష్టమర్లకు—మీ దగ్గరకు వెంటనే ఆర్డరు పంపండి. రవాణాకు 250, మద్రాసు స్టోర్సు—బాబా అండు కంపెనీ, మద్రాసు
ఇతర దుకాణాలలో లభ్యము. మందులవారు దొరకును.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి

## కుష్టు - సుఖ - చర్మ బొల్లి -

ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్స కనిపెట్టి, వేలకొలది రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) గోపాలపురము, (వయా) తణుకు, తూ॥గో॥

ఏ వయసులో నైనా అజీర్ణము కడుపులోని అన్ని జబ్బులకు నిరపాయకరమైనది

# HEWLETT'S

హ్యూలెట్సు మిక్చర్

70 యేండ్లకుపైగా పేరొందినది.




4 ఔన్సులు
10 ఔన్సుల
సీసాలలో
దొరకును.

కెమిస్టులందరివద్దను బజారులలోను దొరకును.

# అధిక్షేప

చూపులకు అందమూ, ధారణ యోగ్యత, మన్నిక, గట్టితనమూ

సౌందర్యమును పెంపొందించు చుటలోసాటిలేని



మంచి వస్తువులు కొనగలందులకు ఈ మార్కు గమనించండి

AV. 5


## కర్నూలుజిల్లాలో కంబళ్లనేత

### నూలుతో కలసినేసిన లాభకరముగ నుండును

### పారిశ్రామికులకు సహకారశాఖ రిజిస్ట్రారు సలహా

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 18:— మదరాసురాష్ట్ర సహకారసంఘముల రిజిస్ట్రారుగారను డబ్ల్యు. ఆర్. యస్. సత్యనారాయణ ఐ. సి. యస్. గారు మొన్నటిదినం కర్నూలు హోటల్ నీల్ కో-ఆపరేటివు స్టోర్సును, కర్నూలు అర్బన్ కో-ఆపరేటివు క్రెడిట్ బ్యాంకును తనిఖీచేసిరి. హోటల్ నీల్ కో-ఆపరేటివు స్టోర్సుయొక్క జనరల్ బాడీ మీటింగు త్రియుత బి. పి. శేషారెడ్డిగారి అధ్యక్షతను మొన్న జరిగినపుడు రిజిస్ట్రారుగారు అక్కడికి వచ్చిరి. కర్నూలుజిల్లాకు కావలసిన సజ్జ, జొన్నలు మొదలగునవి యెక్కువగా తెప్పించుటకు రిజిస్ట్రారుగారు ప్రయత్నించవలెననియు, మిల్ స్టాంపింగ్సుగుడ్డలను, చేనేతపారిశ్రామికులచే తయారుచేయబడు గుడ్డలను కొనుటకును తీర్మానములు గావింపబడెను.

మొన్నసాయంత్రం కో-ఆపరేటివు అర్బన్ బ్యాంకు డైరక్టర్లు రిజిస్ట్రారుగారికి ఒక అల్పాహారవిందు చేసిరి. పురప్రముఖులు పలువురు వచ్చియుండిరి.

### చేనేత పారిశ్రామికసంఘాల తనిఖీ

రిజిస్ట్రారుగారు కర్నూలు డిప్యూటీ రిజిస్ట్రారుగారను శ్రీ బాలకృష్ణయ్యతను, చేనేతపరిశ్రమల డిప్యూటీ రిజిస్ట్రారుగారను శ్రీ పి. వి. కృష్ణయ్యగారల్లతో కర్నూలుతాలూకా కొడుమూరు, పర్కాపురంగ్రామములలోనుండి చేనేత సహకారసంఘములను తనిఖీచేసిరి.

కోడుమూరుగ్రామములోనుండు చేనేత పారిశ్రామికుల కో-ఆపరేటివు సంఘములను తనిఖీచేసినపుడు వారు తమ కష్టములను తెలుపుకొని తమకు ప్రభుత్వము నుండి యెక్కువ సహాయము కావలసియున్నదనియు, యింకను ఎక్కువ మగ్గములు పనిచేయునట్లు చేయవలెననియు తెలుపుకొనిరి.

పర్కాపురం సంఘములో కంబళ్లు ఉన్నితో నేయబడుచున్న దానినిరిజిస్ట్రారుగారు తనికీచేసి వీటితో నూలుకూడ చేర్చి బళ్లారిలో ప్రస్తుతం చేయుచున్న మాదిరిగానే చేసినయెడల యెక్కువగా అనేక ప్రజలు చౌకధరలకు కొనుటకు వీలుండునని రిజిస్ట్రారుగారు తెలిపిరి. యీకంబళ్లు మదరాసులో జరుగబోవు ప్రదర్శనములో ప్రదర్శింపబడును. పర్కాపురంలోని సభ్యులు తమకు ప్రస్తుతం యివ్వబడుచున్న కూలీకి బదులు ధాన్యములే సరఫరా చేయబడిన బాగుండునని తెలుపుకొనుచు దీనికి రిజిస్ట్రారుగారిని తగుయేర్పాటులు చేయుమని వేడుకొనిరి.

### పత్రికాప్రతినిధులతో సంభాషణ

రిజిస్ట్రారుగారు నిన్న ఉదయం కర్నూలు పత్రికా విలేఖరులను కలుసుకొని సహకార సంఘముల గురించిన విషయములు తీర్చుముగా చర్చించిరి.

ఈ జిల్లాలో ఆహారపరిస్థితులు చాలా తీవ్రముగా నున్నవిగాన వీటివిషయమై రేపటి నర్మ తీసుకొనెదరాయని ఒక విలేఖరి ప్రశ్నించగా వీటివిషయమై జిల్లాకలెక్టరు సహితం అభిప్రాయములు తెలిపినందులకు ప్రభుత్వమునుండి సంజాయిషి కోరబడుచున్నందున తాను యేలాటి అభిప్రాయము తెలుపనవసరము లేదనియు తెలిపిరి.

కర్నూలు కో ఆపరేటివ్ మిల్కు సప్లయి సొసైటీవారు ప్రతినిత్యము పాలధరలు యెక్కువ చేయుచున్నారనియు, పట్నములో నున్న గొల్లలు నివరుసొసైటిలో సభ్యులుగా నున్నందుకల్ల ప్రజలకు చాలకష్టములు కలుగుచున్నవనియు యీ విషయమై ప్రభుత్వము వారు వెదరాయని ప్రశ్నించగా కర్నూలులో నున్న సుమారు 45,000 ప్రజలకు నిత్యము 300 సేర్ల సొసైటి విక్రయించుచున్నదనగా ఇది ప్రత్యేక స్వాస్థ్యసహితి పత్రికము (కమిటీపలి) అనుటను వీలులేదనియు, పశువులయొక్క ధర, గానగలిండి ధరలకూడ పెరుగుటవల్ల ప్రస్తుతం అమ్ముచున్న పాలవల 10 అణాలు యెక్కువకాదని జవాబు చెప్పిరి.

రేపటి ధరలలో అమలులోకి కర్నూలులోకి పాలోవచున్నవి. గాన హోటల్ నీల్ కో ఆపరేటివు స్టోర్సువారి యిరవై పత్రికలకు పదలిపెట్టబడినవా ధాన్యాలు పంపా యావస్తు తాము తీసుకోలేదా అని ప్రశ్నించగా కో ఆపరేటివ్ స్టోర్సువారు రేపటిని తాము పత్రికముగా నిర్వహించిన ప్రభుత్వమే యీ బాధ్యతి వారికి యిచ్చునియు, పరిచయక ప్రూర్వ మే యీ అధికారము తమకు యిచ్చునని అడుగుట మంచిదికాదని. హోటల్ నీల్ కో ఆపరేటివు స్టోర్సును మూసి వేయుటకు ప్రయత్నిస్తున్నారు ప్రభుత్వము ప్రయత్నము యిచ్చుచున్నదనుట సరిగా యిచ్చుచున్నదనుట ప్రజల పాలధరలపై యెక్కువ కాగలదనిరి.

## బట్టలస్టాకు అమ్మకము

### గడువు

### పొడిగింపవలెనని బళ్లారి వర్తకసంఘము కోరిక

(మా విలేఖరుల వద్దనుండి)

బళ్లారి, ఆగస్టు 18:— జిన్నాగారిపై జరిగిన అత్యాచారమును నిరసించుచు, బళ్లారి ఛేంబర్ ఆఫ్ కామర్సు కార్యనిర్వాహక సంఘమువారు ఒక తీర్మానం నావించిరి. జిన్నాగారు సాధ్యమైనంత త్వరలో హిందూమహమ్మదీయ మత సహకారము సిద్ధించుటకు ప్రయత్నింపవలెనని వేడిరి. అధ్యక్షులు, జి. తిమ్మప్ప గారు అధ్యక్షత వహించిరి.

పెర్గింగ్ చట్టమున కసమ్మతి తెలుపుటకు, ఆఫ్రికాతో ఆర్థిక బాంధవ్యములను వదలుకొనవలెనని తీర్మానింపబడెను.

దూదిబట్టల స్టాకుల నమ్ముకొనుట కివ్వబడిన గడువును మూడునెలల పాటు, దూదినూలు చేళ్లను తెగచుటకు విధింపబడినగడువును, రెండునెలల పాటు పొడిగింపవలెనని కోరబడెను. బళ్లారినుండి రైలుద్వారా పీటెను ఎగుమతి చేయుటకు వీలు కలిగింపవలెనని రైల్వేఅధికారులు కోరబడిరి.

మద్వనిమేధ మనులలో లేని మంచిలక్షణములలో అమ్ముకపు పన్నును తొలగింపవలెనని యు, అనధికార ప్రముఖులను లెవనింగు విధానములో సహాయ మొనర్పవలెనని కోరవలెననియు, గ్రామములలో కూడ బియ్యపు డిపోలను ప్రారంభించవలెననియు, సింధు, పంజాబు రాష్ట్రప్రభుత్వముల దుర్దాక్షిణ్యములను కేంద్రప్రభుత్వమువారు రక్షించవలెననియు, భారతదేశమునకు బ్రిటను బాకీపడిన మొత్తమును, గొప్ప పరిశ్రమలను ప్రారంభించుట కుపయోగింపవలెనని, బళ్లారిలో 'తాజాబాదు'లో నున్న కల్లంగడిని బదిలీ చేయవలెనని, బళ్లారినుండి మూనె దినములు సెనుమతి చేయుటపై పెట్టబడిన నిరోధములను తొలగింపవలెననియు, తీర్మానములు కావింపబడెను.

### అనకాపల్లి వర్తకసంఘం వార్షిక సమావేశం

అనకాపల్లి, ఆగస్టు 14:— అనకాపల్లి వర్తకసంఘంయొక్క సాధారణసభ్యుల సమావేశము నేడు జరుపబడెను. ప్రారంభమున అధ్యక్షులు శ్రీ కోరుకొండ లింగమూర్తిగారు "ప్రస్తుత పరిస్థితులు సంఘపు కర్తవ్యము" గురించి మాటలాడిరి. కార్యదర్శి శ్రీ ఉప్పల సత్యనారాయణగారి గత సంవత్సరపు నివేదిక, శ్రీ ఉప్పల శ్రీరామమూర్తిగారు లెక్కలను తనిఖీచేసి వ్రాసిన ఆడిట్ రిపోర్టు, చదువబడెను.

ఆఖరున కార్యనిర్వాహకవర్గపు ఎన్నికలు జరుపబడెను. శ్రీయుతులు కోరుకొండ లింగమూర్తిగారు అధ్యక్షులుగను, కడిమిశెట్టి శ్రీరాములుగారు ఉపాధ్యక్షులుగను, పుప్పల సత్యనారాయణగారు కార్యదర్శిగను, దాడి భోగలింగముగారు సహాయ కార్యదర్శిగను, తిమ్మర సోమరాజుగారి కోశాధిపతిగను, శ్రీధరాల సత్యనారాయణ, బొందాడ సుబ్బారావు, 3. కొణతాల వెంకటస్వామి, 4. మల్ల భగవన్నాథంగారలు సభ్యులుగను ఎన్నుకోబడిరి.

ఈ సంఘమువారి యూజమాన్యమున పీడిజనుల సహాయార్థము చౌకబియ్యపు డిపో స్థాపింపబడి, సుమారు రెండువేల కుటుంబములకు చౌకధరలకు కొంత నష్టమై ఆహారదినుసులు సప్లయి చేయబడుచుండెనని రిపోర్టులో తెలుపబడెను.

### విఖ్యాతశిల్పి షష్టిపూర్తుత్సవం

నంటూరు, ఆగస్టు 17:— విఖ్యాతిశిల్పియు, విశ్వబ్రాహ్మణసంఘాధ్యక్షుడును నగు శ్రీ పొతగూరి సుబ్రహ్మణ్యముగారికి షష్టిపూర్తి ఉత్సవము గుంటూరు మ్యునిసిపల్ హైస్కూల్ ఎలిమెంటరీ పాఠశాలలో నిన్న సాయంకాలము రావుసాహెబ్ కంగుమారి బల్లికోట్లనాగాచార్యులు రిటైర్డు డిప్యూటీ కలెక్టరుగారి అధ్యక్షతను జరుపబడెను. సన్మానసంఘమువారు శ్రీ సుబ్రహ్మణ్యముగారికి షష్టిపూర్తి సంచికను సమర్పించిరి.

### జ్యేలచింతపల్లి హత్యకేసులో ముద్దాయిలకు మరణదండన

బళ్లారి, ఆగస్టు 18:— జ్యేలచింతపల్లెలో గ్రామమునకు బయట గొడవను, అతని ఇద్దరు కుమార్లను నరికి చంపుటకు ప్రోత్సహించినందులకుగాను, అనపగొడుమొయొక్క తమ్ముని కుమారుడైన పల్లకగొడు అతనిఅనుచరులను నొమ్మిదిమంది మరణశిక్ష నమర్థించవలెనని సెషన్సు జడ్జిగారు తీర్పునిచ్చిరి. 11 మంది ముద్దాయిలలో ఒకనిని విడుదలచేసిరి.

### పాగల్లు

ఆగస్టు 17:— ఈ నెల 16 వ తేదిన కాన్వూరులాకా పాగల్లు గ్రామములో అగ్ని ప్రమాదమువల్ల సుమారు రెండు కండెల పొగాకు కాలిపోయినదనియు, ఈ ప్రమాదమువల్ల ఆ ప్రాంతపు రైతులు అందరు ఆందోళనపడినారనియు తెలియవచ్చినది.

## హిందూపురములో రేషనింగు

### మంచిబియ్యానికి యిబ్బంది

(మా విలేఖరులవద్దనుండి)

హిందూపురము, ఆగస్టు 17:— ఈ పురమున జూలైనెల 20 నుండి రేషను అమలుజరుగుచున్నది. ప్రభుత్వోద్యోగులకును, గౌరవమయిన కుటుంబములవారికిని ఇదివరకే రేషనుకార్డు లొసగియున్నారు. వీరలకు బియ్యం సప్లయిచేయుట ప్రస్తుతము ముస్లిం వర్తకులకు అనుమతులిచ్చియున్నారు. రేషనుకార్డు లొసగుటకు నొక అధికారి నియమింపబడియున్నాడు. రేషను కార్డులో నూనించిన బియ్యాన్ని వర్తకులు సరిగా సప్లయి చేయడములేదని పలువురు రేషనుకార్డులు పొందినవారు చెప్పుచున్నారు. మంచిబియ్యాన్ని సప్లయి చేయుచుండలేదిందుగా కోరను స్థానికఅధికార అధికారులు కలెక్టరువద్దకు నొక రాయబారము పంపనిశ్చయించుకొన్నట్లు తెలుస్తున్నది. పురములోని పేదప్రజలకు స్థానిక తాలూకాఫీసువద్ద బియ్యాన్ని విక్రయిస్తున్నారు.

### అనకాపల్లిలో ఆహారసమస్య

అనకాపల్లి, ఆగస్టు 13:— ఈ తాలూకాయొక్క ఆహారసమస్య మరికొంత క్లిష్టపరిస్థితులోపడెను. నేటితో గ్రామమందు గల కోటాబియ్యపు స్టాకులు పూర్తి అగుటయు, జూలైనెల కోటాసరఫరా యింతవరకు సప్లయికాకపోవుటయు, చంభినియంటనే పురజనులలో గొప్ప ఆందోళన ఏర్పడెను. స్థానిక ఆహారసంఘాధ్యక్షులు డా॥ గు. నారాయణమూర్తి, కార్యదర్శి కో. లింగమూర్తిగారలు విశాఖపట్నమునకల్లి తమ ఏర్పాటులు చేయుచలసినదిగా కలెక్టరుగారిని కోరిరి. దైనికము వకవర్తకునికి 800 బస్తాలబియ్యము రాగా కొంత అలజడి తగ్గినది.

### చిత్తూరులో మిల్లు స్టాండర్డు గుడ్డ అమ్ముకము

చిత్తూరు, ఆగస్టు 18:— సుమారు 10 రోజులకుంది పదిమంది వర్తకులు లైసెన్సులను పొంది మిల్లు స్టాండర్డు బట్టలను విరివిగా అమ్ముచున్నారు.

### బియ్యపుకొంత

చిత్తూరు ప్రాంతీయపు గ్రామములలో బొత్తుగా వరిపంట లేకపోయినందున గ్రామస్థులు బియ్యమునకై చిత్తూరు కు వచ్చి చిత్తూరులో అమ్మ బియ్యమును గొనిపోవుచుండుటవలన నిచ్చటివారలకు బియ్యము దొరకుట కష్టమైనది.

చిత్తూరుప్రాంతమందు పండియుండిన నెల్లూరు బియ్యము, పస్తాలు బస్తాలుగా అన్ని ఆఫీసులకు పంచిపెట్టబడినవి. దానిచేత నెల్లూరు బియ్యము ఉద్యోగస్థులకు తప్ప ప్రజాసామాన్యమున కింతవరకు దొరకలేదు.

### చిత్తూరు

ఆగస్టు 18:— రెండు రోజులకు ముందు చిత్తూరులోని ఇద్దరు పిల్లవాండ్రు నేరేడు పండ్లు కోసి తినుటకై చిత్తూరుకు సమీపములోనుండు తోపులకు పోయి నెట్టుపెక్కి పండ్లు కోయుచుండ కొమ్మ విరిగిపడినందున ఆ పిల్లవాండ్రు కూడా క్రిందబడిరి. వారిద్దరిలో నొకడు వెంటనే మరణించెనట్లును, మరి యొకడు చికిత్సకై ఆస్పత్రికి తీసుకొనిరాబడినట్లును తెలిసినది.

### తూ. గో. జిల్లా బర్మాకాందిశీకుల సంఘం

కాకినాడ, ఆగస్టు 17:— బర్మాకాందిశీకుల సమావేశములో తూర్పు గోదావరి బర్మాకాందిశీకుల సహాయసంఘానికి శ్రీ ఆర్. రాజారావుగారు రక్షకులుగాను, శ్రీ వి. విద్యాసాగర్‌రావు, వి. జోసెఫ్‌గార్లు కార్యదర్శులుగాను ఎన్నుకొనబడిరి.

## మదరాసు ధరలు

### వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 20:— (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)

| | |
|---|---|
| గ్రోత్తరకం పెషికాపప్పు | ఆఫీసురకం |
| ,, ,, ,, 82-0-0 | 82-12-0 |
| ,, బజారుధర ,, 84-8-0 | 85-8-0 |

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి

| | |
|---|---|
| చెక్కురకం | స్టాకులేదు |
| ఎక్సుపెల్లర్ 159-0-0 | 160-0-0 |

కొబ్బరికాయనూనె 88 పౌనులు గల

| | |
|---|---|
| డిబ్బా 1-కి | 15-6-9 |

ఆముదము (మిల్ డిలెరకి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-కి

| | |
|---|---|
| రకం | 185-0-0 190-0-0 |

వక్కర

| | |
|---|---|
| కాన్పూరు | 43-15-3 46-5-9 |

### బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 20:— 1-0 కం.

| | | |
|---|---|---|
| పవరను 1-కి | (బోసధర) | 61-4-0 |
| పవరను 1-కి | (చిల్లర ధర) | 57-6-0 |
| పెట్లా బంగారు | (తులం) | 72-0-0 |
| గోల్డు మూసా తులము 1-కి | | 71-8-0 |
| సీసపాండి తులము 100-కి | (రెడి) | 109-12-0 |
| వెండి తులం 1-కి | | 1-2 0 |


బహిష్టు—నీలిరంగువల్లనై వ్రాసిలలుకరబడి గానిలబిలోయినకో 'కుమారి' (రిజిష్టర్డు) గ్యారంటీగా, బాధిలేకుండా, యథాప్రకారంగా ఋతువునకును లేకార్చును. సంతానవిరోధానికుడా పనిచేస్తుంది. రూ. 3/-, పోస్టేజి 12 అ. వేరు. మొంతి వ్యాధులకు ప్రత్యేకమందు రు 5/-. పి.పి.అ. 12. వేరు.
Mrs. P. DEVEE, F. D. S., (M. A.)
Tollygunge, Calcutta.

"లివరైట్"
పిల్లల కడుపులో బల్లవ్యాధికి



కత్తిపోట్లవలె నొప్పులు

ఏపని చేయుటకును అశక్తతను కలిగించి రాత్రిళ్లు నిద్రపట్టనీయక బాధించి కత్తిపోట్లవలె బాధను కలిగించు ఆ నొప్పులకు లిటిల్సు ఓరియంటల్ బామును వాడినంతనే మాయమగును.

తలనొప్పి, నడుమునొప్పి, చెవిపోటు, పండ్లపోటు, కీళ్లనొప్పులు మొదలైనవి, యీ దివ్యౌషధముతో నివారణ కాగలవు. ఈ ఔషధము అద్వితీయమైనది. ఒకమారు రుపయోగించిన ఎల్లకాలము ఉపయోగించుట కుత్సహించెదరు. No. 1

లిటిల్స్
ఓరియంటల్ బామ్

మిక్కిలి లాభకరమైనది
బకింగ్‌హాం & కర్నాటిక్ కంపెనీ, లిమిటెడ్
వారిచే తయారుచేయబడిన
బి. 4992 చలవచేయని లాంగ్‌క్లాత్ (గుడ్డను) కొనుడు
చాల చౌక, ఎక్కువకాలము ఉండును. పర్దింగులకు ఇంటిలో అనేక యితర ప్రయోజనములకు పనికివచ్చును

ఇతరవూళ్లలో చిల్లరధర గజము 10 అణాలు కంటే హెచ్చులేదు
దక్షిణ ఇండియాలో చిల్లరదుకాణము లన్నిటియందు దొరకును.
బీరు కొనేముందు గుడ్డపై ఈగుర్తు చూచుకొనండి.

ఆనందబ్రదర్సు
మాన్యుఫాక్చరర్ల ఏజంట్లు, డిస్ట్రిబ్యూటర్లు:
334, తంబు చెట్టి వీధి,
జి. టి. మద్రాసు.
మా బొంబాయి ఆఫీసును ఈ క్రింది ప్రదేశమున స్థాపించితిమని తెల్పుటకు సంతసించుచున్నాము.
లాల్‌గిర్ ఛేంబర్సు,
టాప్‌ఫ్లోర్ - టామరిండ్ లేన్,
ఫోర్టు - బొంబాయి.
ఫోన: 25668
గ్రాం: 'ANANDBROS' Bombay.
బెంగుళూరు ఆఫీసు: మైసూర్ బ్యాంక్ భవనములు, అవెన్యూరోడ్డు, బెంగుళూరు సిటీ.
డిపోలు: బెజవాడ & కోలాపూర్

వ్యవసాయదారులకు మంచి తరుణము

ధరలు హెచ్చుటవలన వ్యవసాయదారులు చేతులలో పైకమిచ్చుటకు పుస్తకములుగా అగుచున్నది. ఈ డబ్బును పొదుపుచేయుటకును లాభసాటియైన పెట్టుబడులందు వినియోగించుటకును జీవితభీమా పట్టాలకంటె అనుకూలమైన సాధనములు లేవు. అతికులభముగా ఇచ్చుటు చేకూరుచున్న సౌముమును ముందు మీకు అత్యావసరమైనయోజలలో అధిక ప్రయోజనముతో పొందవచ్చును. ఇట్టి పెట్టుబడిపద్ధతులను, తేల్చు వివరాలకు మాకు వెంటనే వ్రాయండి. మా ఆస్తులు 46 లక్షలు దాటినవి.

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్,
ప్రధాన కార్యాలయము, :: మచిలీపట్నం.
బ్రాంచీలు:-తంబుచెట్టివీధి, మద్రాసు - ఎర్నాకులం, అనంతపూర్, కర్నూలు (కడప), నాగపూర్, కలకత్తా, లాహోర్.

37 సంవత్సరాల క్రితం.....

యునైటెడ్ ఇండియావారు మొదటి పాలసీని వ్రాసినప్పుడు, మన దేశంలో ప్రజలను జీవితభీమా ద్వారా రక్షించవలెను ఉద్దేశ్యము బాల్యావస్థలోనే యున్నది. అది కేవలము ఒక నూతన భావము.

నేడు...
యునైటెడ్ ఇండియా మీరు విశ్వసింపదగిన పేరుగానున్నది.

BOMBAY BUILDING

BANGALORE BUILDING

యునైటెడ్ ఇండియా వారి యీ విజయము బహు సులభమైనది. అది 37 సంవత్సరాలలో, నెమ్మదిగాను, జాగ్రత్తగాను, ముందు వెనుక లాలోచించుచూ, రూ. 6,75,00,000 లు అమలులో నున్న భీమా మొత్తము, రూ. 1,80,00,000 ల ఆస్తులు, రూ. 39,40,000 ల వార్షికాదాయములను పోగుచేయుచు చేసిన అభివృద్ధి. ఈ విజయసాధనలు, సంస్థయొక్క పటుత్వము, ప్రాధాన్యములను తెలియజేర్చును.

CALCUTTA BUILDING

MADRAS BUILDING

యునైటెడ్ ఇండియా
లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
'యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు,'
ఎగ్మోరేకోర్టు, :: మద్రాసు.
ఇండియాలో అంతటా బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.

మీ కేబిన్లు గ్లేదుల ఖర్చు తగ్గించుటలో వలసిన సమయం యిదివరకే వచ్చింది.

రీగల్ వండర్ ప్లోర్

కొలది సెకండ్లలో రేజర్ బ్లేడులకు పదును పెడుతుంది. వేలకొలది వాడుకదార్లకు బాధింపనిది. మీరుకూడా ఎందుకు బాధింపకూడదు ?

ఈ వండర్ ప్లోను 3 సైజులలో కొనుగుంది.

చిన్నసైజు (2¼") 1-4 అణాలు 8/- పెద్దసైజు (3") 1-4 రూ. 1/-

(పోస్టులో 8 ప్లేట్లవరకు పోస్టు చార్జీలే వాడ్డి రు. 0-8-0 లు అధికం)

మంగలికత్తులకు రీగల్ వండర్ ప్లోలు:- (4" × 1½") ... 1-4 రూ. 1/8/-

(పోస్టు చార్జీలకు రూ. 0-8-0 లు అధికం.)

రీగల్ యేజన్సీస్, అర్మినిరోడ్డు, వెల్లూరు. (ఉత్తర ఆర్కాటు.)

by smoking

GRIMAULT'S CIGARETTES

గ్రిమాల్ట్సు ఉమ్మెత్త, ఇండియన్ సిగరెట్లను కాల్చి ఉబ్బసము పోగొట్టుకొనండి.

SOLE DISTRIBUTORS FOR INDIA: SMITH STANISTREET & CO. LTD.

CALCUTTA · BOMBAY · AMRITSAR · LUCKNOW



స్త్రీకి సంతానం సహజమైనకోరిక






# వేంకటేశ్వర ఆయుర్వేద నిలయం, చింతలూరు.

ఆలమూరుపోష్టు, గోదావరిజిల్లా.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.

—: బ్రాంచీలు :—

1 కాకినాడ, 2 రాజమండ్రి, 3 పెద్దాపురము, 4 అనకాపల్లి, 5 ఏలూరు, 6 అమలాపురము, 7 తుని, 8 రామచంద్రపురము, 9 గుంటూరు, 10 బెజవాడ, 11 పాలకొల్లు, 12 బందరు, 13 విజయనగరము, 14 తెనాలి, 15 నెల్లూరు 16 భీమవరము 17 కడప, 18 తణుకు, 19 రాజోలు, 20 తాడేపల్లిగూడెం, 21 పొన్నూరు, 22 పర్లాకిమిడి, 23 నరసాపురం, 24 కర్నూలు, 25 పిఠాపురము, 26 ఒంగోలు, 27 కోడూరుపాడు, 28 పర్చూరు, 29 కడప్లి, 30 ఆకివీడు.

అన్నిరోగాలను పదిదినములలో అంతమొందించును.


## మిలిటరీ అకౌంట్సు గుమాస్తాలు

### రాబోవు గుమాస్తాలు

### ప్రభుత్వంవారి ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 19:—

ప్రభుత్వ ప్రకటన యిట్లుగలదు: —

యుద్ధ పరిస్థితుల వలనకలిగి ప్రభుత్వ ఉద్యోగులు ఇండియాలో ఏ ప్రాంతానైనా మార్చవలసి యుంటుందని, అందు కవసరమగు అర్డినెన్సు గావింపబడెననియు 1942 జూలై 1 వ తేదీన ప్రచురింపబడెను. రాష్ట్రీయ ప్రభుత్వాలు క్రింద కాని, కేంద్ర ప్రభుత్వం క్రింద గాని పనిచేయుచున్నవారు అనివరకు ఎట్టి మార్పులపై ఉద్యోగంలో చేర్చుకొన్న వారిని ఇండియాలో ఏ ప్రాంతానైనా అవసరమున్నప్పుడు మార్చుటకు యీ ఆర్డినెన్సు అధికారమిచ్చుచున్నది. కేవలం దేశక్షేమం కొరకు అవసరమయినపుడే యీ అధికారాలు వినియోగించబడునవియు ఎ. ఆర్. పి. యున్నను పనిలోనున్నవారికిని, స్థానిక పనులకు మాత్రమే ప్రత్యేకంగా నియమింపబడిన గుమాస్తాలకు యిదివర్తించదని అర్థము తీసికొనబడెను.

### మిలిటరీ అకౌంట్సు గుమాస్తాలు చాలరు

యుద్ధావసరములను బట్టి మిలిటరీ అకౌంట్సులలో గుమాస్తాలసంఖ్య నాల్గు రెట్లు హెచ్చింపవలసివచ్చినను అనర్హులగు గుమాస్తాలు యీ శాఖలో చాలకుండా యున్నారు. సప్లయి, యుద్ధశాఖలకు గ్రామ్ తగ చేర్చుకొనబడుచున్న అకౌంట్సు ఆడిటు గుమాస్తాలు, సమర్థులైన ఆడిటు చేయ సమర్థులకారు కావున యుద్ధ కార్యాలు కొనసాగించుటకు ఇండియాను ఆడిటు డిపార్టుమెంటులోని అవసరాలకును యీ ఆర్డినెన్సు అధికారం ఉపయోగించి మార్పుక తప్పనున్నది.

## మధుర ద్రావకం కేసు

### హైకోర్టులో జామీను నిరాకరణ

చెన్నపురి, ఆగస్టు 19:—

మధుర పోలీసులపైనా పరిక్షిల్ ఇన్స్పెక్టరుపైనా గత అక్టోబరు 28 వ తేదీన ద్రావకం పోసినవారన్న కేసులో ముద్దాయిలకు న్యా॥ కూటెటో, న్యా॥ సహబుద్దీన్ గారలు జామీను నిర్వహించిరి. ప్రభుత్వ పక్షమున పి. వి. రాజమన్నారు, వి. సుబ్రహ్మణ్యం, వి. రామకృష్ణపిళ్లై అనువారలు మరి ముగ్గురు సహాయులతో పోలీసులపై ద్రావకంలోయడం జరిగినదని స్పెషల్ కోర్టు అర్డినెన్సు క్రింద వినారించబడి వివిధ విధములు శిక్షించబడిరి. ఆర్గురు ముద్దాయిలు అప్పీలు చేసిరి. సూక్ష్మరీతిగ పూర్వ నిన్న జామీను కోరగా న్యాయమూర్తులు నిరాకరించిరి.

### తిరిగి విచారణకు ఉత్తర్వు

అడ్వొకేటు యస్. అనంతరాఘవన్ గారు ఒక చెక్కుపై ఫోర్జరీచేసి మోసగించెనని అభియోగము తేలిన దానిలో జ్యూరీవారు 7:2 నిష్పత్తిలో ముద్దాయి కేసును కొట్టివేసినది. న్యా॥ బైయర్జీగారు వారి నిర్ణయంతో విభేదించి కేసును పునః విచారణకు ఉత్తర్వు ఇచ్చిరి.

### హోర్టు సెంటు జార్జి గజిటు

మద్రాసు హైకోర్టు ఆఫ్ జుడికేచరు అను పేరుతో ఒక ఉత్తర్వు ప్రకటించి, ఆ హైకోర్టు న్యాయమూర్తులు ఫుల్ బెంచుగా కూడి సమీక్షించి, ఆ ఉత్తర్వు రద్దు చేసిరి.

### నెయ్యి ఎగుమతి నిషేధం

మదరాసు రాష్ట్రంనుండి నెయ్యి, వెన్న ఎగుమతి నిషేధించి ఎగుమతి చేయరాదని ప్రభుత్వంవారు ఉత్తర్వు చేసిరి. బంగనపల్లి, పాండూరు, కరుర్కోట సంస్థానాలు మినహాయింపు.

ఎగుమతి పైకిగాక అక్రమరీతిలో యీ రాష్ట్రంనుండి ఎగుమతి చేయరాదని ఉత్తర్వు చేసిరి.

రా. బ. టి. రాఘవగారు బళ్లారిజిల్లాకు ప్రత్యేక జడ్జిలుగ నియమింపబడిరి.

### పంచాయతీ బోర్డులు

తిరునెల్వేలిజిల్లాలో పంచాయతీలు పంచాయతీబోర్డు ఉపాధ్యక్షులు ప్రభుత్వం వారు ఉద్యోగములనుండి తొలగించిరి.

బళ్లారిజిల్లాలో బాయిగుడ్డ, హువిన్హడగలి, పంచాయతీబోర్డులు, ఉత్తర ఆర్కాటు జిల్లాలో పోళ్లూరు పంచాయతీబోర్డు, సంటూరుజిల్లాలో, పాలిటేను పంచాయతీబోర్డులను ప్రభుత్వమువారు రద్దుచేసిరి.

## సుదరాసులో రేషనింగు

మదరాసు, ఆగస్టు 20:—

మదరాసులో బియ్యము రేషనింగు ఏర్పాటులను గూర్చి నేడు మధ్యాహ్నము సివిల్ సప్లయిసు కమిషనరు స్కాట్టు బ్రభృతులవారు పత్రికా విలేఖరులతో చర్చించిరి.

మదరాసు నగరములో రేషనింగు కొరకు ఏర్పరింపబడిన 10 సర్కిల్సులోను సుమారు 500 షాపుల బియ్యము దుకాణాలు మే నెలాఖరు చేయబడును. ఆ దుకాణాలలో ప్రతి ఒకటిలోను 500 కుటుంబాలకు మించి బియ్యము, రేషనింగు కార్డులను రిజిష్టరు చేసుకోరాదు. నగరములో మొత్తముమీద 2,00,000 కుటుంబాలు గుర్తింపుగ ఉన్నట్లు లెక్కకట్టబడెను. చిల్లర వ్యాపారస్థులు (రైతులన్న పొందినవారు) తమ సర్కిలుకు చెందిన వారికి విక్రయింపరాదు.

మనిషికి నెలకు 1 కి 2½ అరాకు బియ్యము మంజూరు చేయబడును.

ఎం. ఎస్. ఎం. రైల్వే కంపెనీ తరఫున ఒక ఉద్యోగి వచ్చి సివిల్ సప్లయిసు డిప్టీ కమిషనరుగారితో తమ కంపెనీ ఉద్యోగులకు బియ్యం సప్లయి యగునంటి చర్చించిరి. ఇంతవరకు రైల్వే ఉద్యోగులకు కంపెనివారే ఐదంటి కోర్టులు యిచ్చి కొలతప్రకారం బియ్యం సప్లయి చేయుచున్నారు. ఇకపుండు అనగా రేషనింగు అమలు జరగినప్పుడు యీ కార్డులకు బదులు ప్రభుత్వంవారిచ్చిన రేషనింగు కార్డులు చూపి యిపుడు కొనుచున్న రైల్వే సిబ్బందే యిచ్చి బియ్యంకొనుటకు తగు ఏర్పాటులు చేయుటకు నిశ్చయింపబడెనని తెలియుచున్నది.

### రేషనింగు శిక్షణ

లక్నో, ఆగస్టు 19:—

ఈనెల 28 వ తేదీనుంచి యేడురోజుల పాటు బొంబాయిలో ఆహారపదార్థాల రేషనింగు పద్ధతిని నేర్పుతారు. దీనిని నేర్చుకొనుటకై ప్రతిరాష్ట్రంనుంచిన్నీ ముగ్గురేసి ప్రభుత్వోద్యోగులను నియమించవలసిందని యిండియా ప్రభుత్వంవారు అన్నిరాష్ట్రాల ప్రభుత్వాలవారినిన్నీ కోరారని తెలిసింది.

## కలకత్తా క్షుద్బాధితులు

### ఈ వారం 182 మందిని ఆసుపత్రులలో చేర్చారు

కలకత్తా, ఆగస్టు 19:—

ఇండిశేకపోవడంవల్ల జబ్బుపడి లేవలేని స్థితిలోవున్నవారిని 182 మందిని యీవారం ఆసుపత్రులలో చేర్చారు. వీరిలో 92 మంది పురుషులు, 48 మంది స్త్రీలు, 42 మంది పిల్లలు. వీరిని ఆసుపత్రి తీసుకొనివెళుతూవుండగా వీరిలో నలుగురు జారిలోనే చనిపోయారు.

ఈ నెల 15 వ తేదీ నెలదలు నేటివరకు ఆహారం జబ్బులు కలవారిని 445 మందిని ఆసుపత్రులలో చేర్చారు. వీరిలో 26 మంది చనిపోయారు.

## వస్త్రముల గరిష్ఠ ధరలు

(1-వ పేజి తరువాయి)

మూడవ యధాక్రమముగా నమ్ముటకు ప్రోత్సాహము, సహాయము చేయుటకుగాను ఇట్టి సందర్భములలో 31 ఆగస్టు అనంతరము అమ్మకమునకాక మిగిలియున్నట్టియు సర్టులు లేనట్టి మిల్లుక్లోత్సనన్నిటిని 100 కి 5 మంది 7½ శాతములు ధర తగ్గించి ప్రభుత్వమువారు కొనెదరు. టెక్స్టైయిలు కంట్రోలు బోర్డు ద్వారా ఈ పనిని ప్రభుత్వము వారు నిర్వహింతురు. టెక్స్టైయిలు కమిషనరు, టెక్స్టైయిలు బోర్డు అధ్యక్షుడు కలిసి ప్రతి సందర్భమునను నిర్ణయించు ధరలు పత్రికలకు పెట్టినగర, అతితక్కువ చెలించిన రవాణా ఛార్జీలకు మెప్పుకును మించవు. ఖర్చు మాత్రము యిందులో చేరదు. తమ సరుకును అమ్ముటకు సర్వప్రయత్నములు చేసినట్లు బుజాపుచేయుగల వర్తకుల సరుకు మాత్రమే ప్రభుత్వమువారు కొనెదరు. ఈ సరుకును ప్రభుత్వపక్షమున అమ్ముటకు కంట్రోలు బోర్డువారు వెంటనే తగిన దేర్పాట్లు చేసెదరు. పెద్ద పట్టణములలో వారు చిల్లర దుకాణముల స్థాపించి, వర్తకునివద్ద కొన్నధరకు 100 కి 10 పంగులు మించకుండా చిల్లరగా నమ్మెదరు. ఉత్తరువు నందలి మరియాదలను అమలు చేయుటకు మనఃపూర్వకముగా ప్రయత్నించి నప్పటికి సరుకు నిలవచేయుచున్న వర్తకులకు సహాయము చేయుట ఈ రేటర్పాట్లు ఉద్దేశ్యమై యున్నది. పైని నుదటింపబడిన గరిష్ఠ ధరలకు తమకు సరుకును విక్రయించుటకు మనఃపూర్వకముగా ప్రయత్నించకుండా, పైని తెలుపబడిన కట్టడిపు ధరలకు కంట్రోలు బోర్డువారికి సరుకు నిల్వజాబితా వర్తకులు యున్నయెడల పై రాష్ట్రీయ ప్రభుత్వములు, సంస్థాన ప్రభుత్వములు కొలనిక్ స్టోర్ అండ్ యూనిక్ కంట్రోలు ఆర్డరును కఠినముగా అమలు చేయును.

ఆగస్టు 31 తేదీలోగా నిల్వజాలనట్టి, విక్రయించజాలనట్టి సుస్థంలేని సరుకును కంట్రోలు బోర్డుకు యిచ్చివేయుటయందు వర్తకులను సరింపవలసిన పద్ధతిని తెలుపు ప్రకటన త్వరలో వెలువడును.

## ఈ వారపు చిత్రాలు

రంజిత్ వారి హిందీచిత్రం 'సూర్‌దాసు' లో కుర్షీద్.

తెలుగు:

జెమినీస్—"సుమతి"

అరవం:

పారగన్—"కుచేలా కుచేల"

ప్రభాత్—"శివకవి"

సాగర్ } "మంగమ్మ శపథం"
క్రాన్ }

సరస్వతి—"కన్నగి"

సినిమా సెంట్రల్—"వనమోహిని"

హిందీ:

గాయిటీ—"స్వామినాథ్"

ప్రభాత్—"జంగిల్ ప్రిన్సెస్"

స్టార్—"కిస్ మెట్"

పెరెట్టు—"భక్త సూర్‌దాస్"

పక్షి—"పాపి"

ఇంగ్లీషు:

న్యూ సెల్ఫిక్స్టన్—"Seven Days Leave"

మినర్వా—"Johnny Apollo"

రాక్సీ—"The Ghost Goes West"

న్యూగ్లోబ్—"Commando's Strike at Dawn"

కెక్సుఎక్స్—"I Was a Fireman"

కానిక్స్—"Seven Sweethearts"

## 14 వ ఆర్డినెన్సు అమ్మత

### హైకోర్టు జడ్జీల భిన్నాభిప్రాయాలు

జే. ర. పట్టం 26 వ నిబంధనను అర్థము కలిగించే నిమిత్తం రాజప్రతినిధిచేసిన 14 వ ఆర్డినెన్సు చెల్లదు అని నాగపూర్ హైకోర్టు జడ్జీ న్యాయమూర్తి వినియోగించుకొని రీట్సు తీర్పు నిచ్చారు. న్యా॥ డిగ్బీ గారు దీనికి విరుద్ధంగా తీర్పు చెప్పారు.

14 వ ఆర్డినెన్సును 1943 నెలరుగల పవరణ ఆర్డినెన్సును చెల్లదని నిర్ణయించగోరుతూ చాలామంది నాగపూరు హైకోర్టులో దరఖాస్తులను పెట్టారు. ఈవారం వీటిని గురించి విచారణ జరిగింది.

న్యా॥ బోసుగారి తీర్పు 63 పేజీలు పట్టింది. ఆక్షేపించబడిన ఆర్డినెన్సు చెల్లదు. వకపోతే అది చెల్లుచుండగా అనుకున్నప్పటికిన్నీ యీ మనుష్యులను చెరసాలల్లో నిలిపివేయడానికి చక్రమైన ఆధారం కార్యనిర్వాహకులకు యియ్యబడలేదు. గనక వీరినందరిని వదలివేయవలెను. న్యా॥ బోసుగారు వ్రాశారు.

తాను న్యా॥ బోసుగారితో యేకీభవించవలసినదని న్యా॥ డిగ్బీగారు తన తీర్పులో వ్రాశారు. గనక యీ కేసులను మరియక జడ్జీ విచారణచేస్తారు. అతని తీర్పునే కడపట తీర్పుగా అంగీకరిస్తారు.


మా గ్రాంచి ఆర్టు ఫోటోలు చూచినగాని మీరు ఆధునిక పురుషులు కాలేరు

వెల 100 రూ. 20/-లు.
20 రూ. 5/-లు.

పోస్టేజి, ప్యాకింగులకు రు 0-8-0 ల స్టాంపులు పంపిన శాంపిలు పంపబడును.

F-3(2-85)

FEDERAL INDIA CO,
(Photo Dept.) No. 233, Lahore



ఆయుర్వేద వైద్యులకు

మంచి సదుపాయములు

22 సం॥ అనుభవము. అందుచే మా ఔషధములు ఆశ్చర్యకరముగా పనిచేయుచున్నవి. వైద్యులకు, పెద్దఅమ్మగారు యిచ్చువారికి మంచి కమీషన్ యివ్వబడును.

నీంచూరములు - తేయ్యములు అరవారిష్టములు దొరకును.

చరకాశ్రమము, 5 అగ్రహారం, గుంటూరు.

(ఆంధ్రదేశపు వైద్య నాయకులకు & వర్తకులకు సోల్ ఏజెంట్లు:

నేషనల్ మెడికల్ హాల్, కర్నూలు.



MANUFACTURERS, STOCKISTS, DEALERS, Etc.

In Chemicals, Dyes, Perfumery, & Essential oils, Manures, Sulphur, Medicines, etc., etc. should write their enquiries for sales and purchases to:—

R. S. KOTHARY & CO.,
7, Karbala Mohammad Street,
CALCUTTA.

Post Box No. 630. :: Tele: 'OVERMATCH'



Truthful READY MADE CLOTHES

రెడీమేడ్ దుస్తులకు ప్రసిద్ధిపడ్డది మా కంపెనీ

ఏల ?

నైపుణ్యతకు, నాణ్యతకు సాటిలేనివి మా దుస్తులు.

త్రూత్ఫుల్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, మధుర.



# బి. ఒ. సి. ప్రావిడెంటు ఫండ్సు

తమ పార్టు సెటిల్‌మెంటుకు యింకను దరఖాస్తుచేసుకోని మెంబర్లు వెంటనే దిగువ అడ్రసుకు వ్రాసి కొనవలెను.

చీఫ్ అకౌంటెంటు,

దిబర్మా ఆయిల్ కంపెనీ (ఇండియా ట్రేడింగ్) లిమిటెడ్.

8, డలహౌసీ స్క్వేర్ ఈస్ట్, కలకత్తా.

దరఖాస్తు చేసుకోటానికి ఆలస్యం చేస్తే, లాభం లేదు.

పై పెచ్చు డబ్బు చెల్లించడానికి కష్టం అధికమగును.

ఇదివరకే పార్టు సెటిల్‌మెంటు తీసుకున్న మెంబర్లు తిరిగి దరఖాస్తు చేసుకోనక్కరలేదు.



మద్రాసులో ఎంత దుమారం [illegible]

తా. 21—8—43 [illegible]

హావభావోద్దీపనయోగ్య [illegible]

# పి. కన్నాంబ

సి. ఎస్. ఆర్. ఆంజనేయులు

నటించిన

"సుమతి"

తెలుగు

యీ అవకాశాన్ని పోగొట్టుకొనవద్దు.



సంగీత ప్రవాహము ఏకధాటిగా ప్రసరించినది.

20-8-43 శుక్రవారంనుంచి సెలెక్టులో

శుక్ర, శని, ఆది, సోమవారములలో మా॥ 8-15 గం॥ 6-15, 9-30 లకు 8 ఆటలు
ఇతర 3 రోజులలో సాయంత్రం 6-15, 9-30 గంటలకు 2 ఆటలు

సైగాల్ కుర్షీద్

(భారతీయ సినిమాలోకములోని సుప్రసిద్ధ గాయకులు)

మొదటిసారి యిద్దరు కలసి నటించిన

రంజిత్ వారి భక్తిరస చిత్రం

# భక్త శూరదాస్

పాటలు:— మోనికాదేశాయి, నాగేంద్ర

వగైరాలు

గమ:— మొదటి పదిరోజులవరకు స్త్రీలకు ప్రత్యేకస్థలము లేదు.


Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.